News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :45 | ఖమ్మం | శుక్రవారం, ఏప్రిల్ 4, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## వక్ఫ్ బిల్లుకు రాజ్యసభ పచ్చజెండా

- అనుకూలం 128.. వ్యతిరేకం 95
- అర్ధరాత్రి దాటే వరకూ వాడీవేడి చర్చ
- సదుద్దేశంతోనే రూపొందించామన్న ప్రభుత్వం
- ముస్లింల హక్కులను హరిస్తుందని ధ్వజమెత్తిన విపక్షాలు
- సవరణల వారీగా ఓటింగ్
- ఇక రాష్ట్రపతి ముందుకు



దిల్లీ: దేశవ్యాప్తంగా విస్తృత చర్చతో పాటు అధికార, విపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదాలకు దారితీసిన వక్ఫ్ (సవరణ) బిల్లు–2025 ఎట్టకేలకు పార్లమెంటు ఆమోదం పొందింది. రాజ్యసభలో గురువారం అర్ధరాత్రి దాటే వరకూ విస్తృత చర్చ జరిగింది. విమర్శలు, ప్రతి విమర్శలతో సభ ప్రతిధ్వనించింది. కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు సమాధానం అనంతరం సవరణల వారీగా ఓటింగ్ జరిగింది. బిల్లుకు అనుకూలంగా 128 మంది, వ్యతిరేకంగా 95 మంది సభ్యులు ఓటేశారు. ప్రతిపక్షాలు ప్రతిపాదించిన సవరణలు వీగిపోయాయి. బుధవారం లోక్‌సభలోనూ సుదీర్ఘ చర్చ తర్వాత ఆమోదం పొందిన వక్ఫ్ బిల్లు... గురువారం మధ్యాహ్నం రాజ్యసభ ముందుకు వచ్చింది. ఎగువసభలో బిల్లును ప్రవేశపెట్టిన కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు చర్చ ప్రారంభించారు. కొందరు విపక్ష ఎంపీలు బిల్లుకు నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి సభకు వచ్చారు. వక్ఫ్ చట్ట సవరణ బిల్లు ముస్లింలకు వ్యతిరేకం కాదని, ఏ ఒక్కరి మత

వివరాలు 2లో..



## ఆగం జేసిన వాన

- హైదరాబాద్లో వడగండ్లు.. కుండపోత
- ప్రధాన రోడ్లు జలమయం.. ట్రాఫిక్ జాం

- పది జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ ఏప్రిల్ 6వ తేదీ వరకు ఇదే పరిస్థితి ఉంటుందని వెల్లడి
- రాష్ట్రవ్యాప్తంగా దంచికొట్టిన వాన
- వేర్వేరు ఘటనల్లో ఐదుగురి మృతి
- హైదరాబాద్‌లో వాగులుగా మారిన రహదారులు
- అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

వివరాలు 2లో..



### తెలంగాణలో విషాదం... పిడుగుపాటుకు ఇద్దరు మహిళలు మృతి

- తెలంగాణలో పలు జిల్లాల్లో వర్షాలు
- ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు
- నాగర్ కర్నూల్ జిల్లాలో ఇద్దరు మహిళా కూలీలు మృతి



## పార్టీ ఫిరాయింపుల పిటిషన్లపై తీర్పు రిజర్వ్



బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ ముగిసింది. ఈ కేసులో ఇరు పక్షాల వాదనలు విన్న జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ ఆగస్టీన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ కేసులో అసెంబ్లీ సెక్రటరీ తరఫున ప్రముఖ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ, పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది ఆర్యమా సుందరం వాదనలు

వివరాలు 2లో..

## మిథున్ రెడ్డికి షాకిచ్చిన హైకోర్టు

- వైసీపీ హయాంలో మద్యం కుంభకోణం జరిగిందని కేసు
- ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసిన మిథున్ రెడ్డి
- మిథున్ రెడ్డి పిటిషన్ ను కొట్టివేసిన హైకోర్టు



వివరాలు 2లో..

## తక్షణం పనులు ఆపండి

- కంచ గచ్చిబౌలిలో మూడు రోజుల్లో 100 ఎకరాల్లో చెట్లు కొట్టేయడమేంటి?
- అనుమతులు, పర్యావరణ మదింపు పత్రాలున్నాయా?
- అక్కడ వన్యప్రాణులతో కూడిన అటవీ ప్రాంతం ఉన్నట్లు ఆధారాలున్నాయి
- సుప్రీంకోర్టు వ్యాఖ్యలు.. సుమోటోగా విచారణ
- గంటల వ్యవధిలో హైకోర్టు రిజిస్ట్రార్‌తో క్షేత్ర పరిశీలన.. అనంతరం స్టే ఉత్తర్వులు
- ఉల్లంఘిస్తే సీఎస్‌దే వ్యక్తిగత బాధ్యత అని హెచ్చరిక
- 16వ తేదీలోపు ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశం



కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల్లో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన చెట్ల తొలగింపు పనులతో పాటు ఆ భూమిలో చెట్ల సంరక్షణ మినహా అన్నిరకాల కార్యకలాపాలను తక్షణం నిలిపేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. మూడు రోజుల్లోనే 100 ఎకరాల్లో చెట్లను కొట్టేయడంపై

వివరాలు 2లో..

## ఇచ్చిన మాట ప్రకారమే పేదలకు 'పట్టా'భిషేకం

- పేదలకు ఉచితంగా శాశ్వత గృహ పట్టాలు
- గోవిందు అనే వ్యక్తి కుటుంబానికి స్వయంగా పట్టా అందించిన మంత్రి లోకేశ్
- ముఖ్యమైన హామీని నెరవేర్చడం సంతోషంగా ఉందని వెల్లడి
- మంగళగిరిని టీడీపీ కంచుకోటగా మార్చుతానని స్పష్టీకరణ



వివరాలు 2లో..

## సునీతను ఏమైనా చేస్తారనే భయం నాలో ఉంది

- వివేకా హత్య కేసులోని నిందితులు ఒక్కొక్కరుగా ప్రాణాలు కోల్పోతున్నారన్న షర్మిల
- అవినాశ్ బెయిల్ పై ఉండటం వల్లే సునీతకు న్యాయం జరగడం లేదని వ్యాఖ్య
- హత్య జరిగినప్పుడు అక్కడ అవినాశ్ రెడ్డి ఉన్నారన్న షర్మిల




వివరాలు 2లో..

## కేసీఆర్ పై 14 ఏళ్ల నాటి కేసు... కొట్టివేసిన తెలంగాణ హైకోర్టు



- కేసీఆర్ పై 2011లో రైల్ రోకో కేసు
- తెలంగాణ హైకోర్టులో ఊరట
- కేసును కొట్టివేస్తూ తీర్పు వెలువరించిన ఉన్నత న్యాయస్థానం

వివరాలు 2లో..

## అసెంబ్లీలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు ఆగ్రహం



- కోర్టు విచారణలో ఉన్న అంశంపై వ్యాఖ్యలు చేయడమేంటని ఫైర్
- బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తికి సంయమనం అవసరమని హితవు
- ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసు విచారణలో జస్టిస్ బీఆర్ గవాయి ఆగ్రహం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గవాయి ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తులు సంయమనంతో వ్యవహరించాలని

వివరాలు 2లో..

## మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్‌కు బాంబు బెదిరింపు

- కలెక్టరేట్‌లో బాంబు పెట్టినట్లు ఏవోకు మెయిల్ ద్వారా బెదిరింపు
- పోలీసులకు సమాచారం అందించిన అధికారులు
- అనుమానాస్పద వస్తువులేవీ కనిపించలేదన్న పోలీసులు

వివరాలు 2లో..




## పరిటాల రవి హత్యలో జగన్ పాత్ర కూడా ఉంది

### పరిటాల సునీత సంచలన ఆరోపణలు



- మీడియా సమావేశం నిర్వహించిన టీడీపీ ఎమ్మెల్యే పరిటాల సునీత
- పరిటాల రవి హత్య కేసులో సీబీఐ జగన్ ను కూడా విచారించిందని వెల్లడి
- ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో ఫ్యాక్షన్ చిచ్చుపెట్టొద్దని హితవు

వివరాలు 2లో..

# ఆగం జేసిన వాన

అకాల వర్షం రాష్ట్రాన్ని అతలాకుతలం చేసింది. గురువారం మధ్యాహ్నం నుంచి ఒక్కసారిగా ఈదురుగాలులతో ప్రారంభమై ఉరుములు, మెరుపులు, పిడుగుపాట్లతో వర్షం విరుచుకుపడటంతో జన జీవనం స్తంభించింది. ఉత్తర, దక్షిణ, మధ్య తెలంగాణల్లో భారీ వర్షం కురిసింది. హైదరాబాద్‌లో దాదాపు అన్ని డివిజన్లలో కురిసిన భారీ వర్షానికి నగర జీవనం అస్తవ్యస్తమైంది. రాష్ట్రవ్యాప్తంగా పిడుగుపాట్లు, గోడకూలిన ఘటనల్లో ఐదుగురు మృతి చెందారు.

### నడి వేసవిలో వణికిన హైదరాబాద్

భారీ వర్షం హైదరాబాద్‌ను ముంచెత్తింది. ఎల్బీనగర్ నుంచి మొదలు పంజాగుట్ట, అమీర్‌పేట.. ఉప్పల్ నుంచి తార్నాక, సికింద్రాబాద్.. నారాయణగూడ నుంచి రాష్ట్ర సచివాలయం, ఖైరతాబాద్ ప్రాంతాల్లో వరద నీటితో రహదారులు వాగుల్లా మారాయి. వాహనాల రాకపోకలు గంటలతరబడి నిలిచిపోయాయి. ఖైరతాబాద్, ఆనందనగర్, దిల్‌సుఖ్‌నగర్, రామ్‌నగర్‌లలో పలుచోట్ల చెట్లు కూలాయి. కొన్ని చోట్ల కార్లపై పడగా.. లోపల ఉన్న వారు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. చెట్ల కొమ్మలు విరిగి పడడంతో పలు ప్రాంతాల్లో విద్యుత్తు స్తంభాలు దెబ్బతిన్నాయి. మలక్‌పేట్ ఆర్‌యూబీ నడుములోతు నీటితో నిండింది. పలు వాహనాలు వరదలో చిక్కుకున్నాయి. సికింద్రాబాద్ అడ్డగుట్ట బస్తీలో మురుగునీటి కాలువ పొంగిపొర్లడంతో ఇళ్లలోకి నీరు చేరింది. ఖైరతాబాద్ చౌరస్తా వద్ద బుల్కాపూర్ నాలా రహదారిని ముంచెత్తింది. కూడలిలో ఓ చెట్టు నేల కూలింది. ఉప్పల్ చౌరస్తా నుంచి రామంతపూర్ వైపు పలు ప్రాంతాల్లో రోడ్డుపై నీరు నిలిచి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. రెండు గంటల పాటు వర్షం కురవడంతో నగరమంతా ట్రాఫిక్ సమస్య తలెత్తింది. ద్విచక్ర వాహనదారులు వర్షంలో తడుస్తూ, చలికి వణుకుతూ నరకాన్ని చవిచూశారు.

### గజ్వేల్‌లో ప్రహరీ కూలి మృతి చెందిన ఇమ్మత్‌ఖాన్

నాగర్‌కర్నూల్ జిల్లా పదర మండలం కోడోనిపల్లెలో పొలంలో పనిచేస్తున్న గాజుల వీరమ్మ (60), సుంకరి సైదమ్మ (45)లు పిడుగుపాటుకు మృత్యువాత పడ్డారు. మరొకరు గాయాలపాలయ్యారు.

జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండలం చంద్రశేఖర్‌నగర్‌కు చెందిన బోయ చిన్నవెంకటేశ్వర్లు (41) పశువులను మేపడానికి వెళ్లి పిడుగుపాటుకు మృతి చెందారు. ఇదే జిల్లాలోని వడ్డేపల్లి మండలం బుడమర్సు గ్రామానికి చెందిన మహేంద్ర (19) పశువులను తోలుకుని ఇంటికి తిరిగి వస్తుండగా పిడుగుపాటుకు గురై మృతి చెందారు.

### మామిడి తోటలకు నష్టం

యాదాద్రి భువనగిరి, మేడ్చల్ మల్కాజిగిరి, మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో మామిడి తోటల్లో పెద్ద ఎత్తున కాయలు నేలరాలాయి. ఆకు కూరల తోటలకూ నష్టం వాటిల్లింది. భువనగిరి– గజ్వేల్ రహదారిపై పలు చోట్ల చెట్లు కూలిపోయాయి. వరి కల్లాల్లో నీరు చేరి నష్టం చోటుచేసుకుంది.

నిజామాబాద్ జిల్లా ఇందల్‌వాయి, సిరికొండ, డిచ్‌పల్లి మండలాల్లో ధాన్యం తడిసి ముద్దయింది. వరి చేను నేలవాలి అన్నదాతకు కన్నీళ్లను మిగిల్చింది.

ములుగు, వికారాబాద్, మహబూబ్‌నగర్, జగిత్యాల, నారాయణపేట, ఆదిలాబాద్, నిజామాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల జిల్లాల్లోనూ పలుచోట్ల వర్షాలు కురిశాయి. రాష్ట్రవ్యాప్తంగా 418 ప్రాంతాల్లో ఓ మోస్తరు వర్షాలు నమోదయ్యాయి.

### అంతా అప్రమత్తంగా ఉండండి: సీఎం

భారీ వర్షాలు కురుస్తున్నందున అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. ‘రాజధాని హైదరాబాద్‌లో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. అన్ని శాఖలు సమన్వయంగా పనిచేయాలి. రోడ్లపై నీటి నిల్వలు లేకుండా.. ట్రాఫిక్ సమస్య, విద్యుత్ అంతరాయాలు లేకుండా జీహెచ్‌ఎంసీ, పోలీస్, హైడ్రా విభాగాలు కలిసి పనిచేయాలి. విద్యుత్ సరఫరా నిలిచిపోయిన ప్రాంతాల్లో వెంటనే సమస్యను పరిష్కరించి సరఫరా పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలి. జిల్లాల కలెక్టర్లు, పోలీసు అధికారులు.. అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేయాలి.’ అని సీఎం ఆదేశించారు.

### తెలంగాణలో విషాదం... పిడుగుపాటుకు ఇద్దరు మహిళలు మృతి

తెలంగాణలో ఉన్నట్టుండి వాతావరణం మారిపోయింది. హైదరాబాద్ తో పాటు పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాల కారణంగా నాగర్ కర్నూల్ జిల్లాలో తీవ్ర విషాదకర ఘటన చోటుచేసుకుంది. పదర మండలంలో పిడుగుపాటుకు గురై ఇద్దరు మృతి చెందారు. వేరుశనగ పొలాల్లో కూలీ పనులకు వెళ్లిన సమయంలో పిడుగుపాటుకు గురై ఈదమ్మ (55), సైదమ్మ (35) ప్రాణాలు కోల్పోయారు. వీరి మరణంతో స్థానికంగా విషాదం నెలకొంది.

# ఇచ్చిన మాట ప్రకారమే పేదలకు ‘పట్టా’భిషేకం

రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. ఉండవల్లిలో దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న పేదలకు ఉచితంగా శాశ్వత గృహ పట్టాలను అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా, 15 సంవత్సరాలుగా కొండవాలు ప్రాంతంలో నివసిస్తున్న రాజమండ్రి గోవిందు కుటుంబానికి స్వయంగా వారి ఇంటికి వెళ్లి కొత్త బట్టలు పెట్టి శాశ్వత పట్టాను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పేదలకు ‘పట్టా’భిషేకం చేస్తున్నామని, ముఖ్యమైన హామీని నెరవేర్చడం సంతోషంగా ఉందన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో అటవీ, దేవాదాయ, రైల్వే, ఇరిగేషన్ భూముల్లో ఎన్నో ఏళ్లుగా నివసిస్తున్న ప్రజల కష్టాలను చూశానని, వారికి శాశ్వత పట్టాలు ఇవ్వాలని నిర్ణయించానని తెలిపారు.

ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న పేదలకు మూడు విడతలుగా శాశ్వత పట్టాలు ఇవ్వాలని నిర్ణయించామని, మొదటి విడతలో 150 గజాల్లోపు ఉంటున్న 3 వేల మందికి పట్టాలు ఇస్తున్నామని, రెండో విడతలో ఎండోమెంట్స్, రైల్వే భూముల్లో నివసించేవారికి, మూడో విడతలో మిగిలిన వారందరికీ పట్టాలు అందజేస్తామని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు.

2019 ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటికీ, మంగళగిరి ప్రజల మనస్సు గెలుచుకోవడానికి గత ఐదేళ్లుగా తన సొంత నిధులతో 26 సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించినట్లు లోకేశ్ తెలిపారు. ఉచిత తాగునీటి ట్యాంకర్లు, గ్రావెల్ రోడ్ల నిర్మాణం, కరోనా సమయంలో ఆక్సిజన్, టెలీ మెడిసిన్ సేవలు, ఎన్టీఆర్ సంజీవని ఆరోగ్య రథాలు, యువత కోసం క్రీడా పోటీలు వంటి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ప్రజలు తనపై నమ్మకంతో 91 వేల భారీ మెజారిటీతో గెలిపించారని, ఇది తన బాధ్యతను మరింత పెంచిందని అన్నారు. మంగళగిరిలో 50 అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని, స్వచ్ఛ మంగళగిరి కార్యక్రమం ద్వారా పార్కులు, రైతు బజార్లు అభివృద్ధి చేస్తున్నామని లోకేశ్ తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, పైప్ లైన్ ద్వారా గ్యాస్ వంటి ప్రాజెక్టులు సిద్ధమవుతున్నాయని, శ్మశాన వాటికలు అభివృద్ధి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

# వక్ఫ్ బిల్లుకు రాజ్యసభ పచ్చజెండా

- మొదటి పేజీ తరువాయి

విశ్వాసాలను దెబ్బతీయటం ప్రభుత్వం ఉద్దేశం కాదని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. సంక్లిష్టతలను తొలగించి, పారదర్శకత తీసుకురావడం సహా సాంకేతికతను ప్రవేశపెట్టడం ద్వారా వక్ఫ్ బోర్డు పనితీరు మెరుగుపర్చడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఈ బిల్లుకు మతంతో ఎలాంటి సంబంధం లేదన్నారు. అన్నివర్గాలకు చెందిన ముస్లింలను వక్ఫ్ బోర్డులోకి తేనున్నట్లు కేంద్రమంత్రి చెప్పారు. 2004లో 4.9 లక్షలుగా ఉన్న వక్ఫ్ ఆస్తులు ఇప్పుడు 8.72 లక్షలకు పెరిగినట్లు సభ దృష్టికి తెచ్చారు. గత ప్రభుత్వాలు నెరవేర్చని లక్ష్యాల కోసమే ఈ బిల్లు తెచ్చినట్లు తెలిపారు. మద్దతివ్వాల్సిందిగా విపక్షాలకు విజ్ఞప్తి చేశారు. ముస్లిం హక్కులను హరిస్తుందంటూ ప్రతిపక్ష నేతలు చేస్తోన్న ఆరోపణలను రిజిజు తోసిపుచ్చారు. ముస్లింలలోని షియా, సున్నీలతో పాటు ఇతర వెనుకబడిన తరగతుల వారు వక్ఫ్ బోర్డు సభ్యులుగా కొనసాగేలా కొత్త నిబంధనలు చేర్చామని చెప్పారు. 22 మంది సభ్యులతో ఏర్పడే సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ కూర్పుపై వ్యక్తమవుతున్న సందేహాలకు సమాధానమిచ్చారు. ముస్లిమేతరులు అత్యధికంగా ఉంటారనే సమస్యే ఉత్పన్నం కాదన్నారు.

### కాంగ్రెస్‌పై నడ్డా ధ్వజం

కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు వాటి హయాంలో ముస్లిం మహిళలను ద్వితీయ శ్రేణి పౌరులుగా మార్చాయని భాజపా అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జె.పి.నడ్డా దుయ్యబట్టారు. వారి హక్కులను గుర్తించలేదని చురకలు వేశారు. ప్రధాని మోదీ ప్రభుత్వం ముమ్మారు తలాక్‌ను రద్దు చేయడం ద్వారా ముస్లిం మహిళలు సగౌరవంగా జీవించేలా చేసిందని తెలిపారు. వక్ఫ్ బోర్డుల నిర్వహణలో పారదర్శకతను తీసుకొచ్చే బిల్లును తాను సమర్థిస్తున్నట్లు పేర్కొన్నారు. తుర్కియే, మలేసియా, సౌదీ అరేబియా వంటి ముస్లిం దేశాలు ప్రత్యేక చట్టాల ద్వారా వక్ఫ్ ఆస్తులను ప్రభుత్వాల నియంత్రణలోకి తీసుకొచ్చి ప్రజలకు ఉపయోగపడేలా చేశాయని తెలిపారు. 1913–2013 మధ్య 18 లక్షల హెక్టార్ల భూమి వక్ఫ్‌ల కింద ఉండగా 2013–2025 మధ్య కాలంలో ఆ మొత్తం 21 లక్షల హెక్టార్లకు పెరిగిందని పేర్కొన్నారు. ఆ ఆస్తులను తీసుకునే ఉద్దేశం ప్రభుత్వానికి లేదు. వాటిని దుర్వినియోగం కాకుండా చూడటమే బిల్లు లక్ష్యమని వివరించారు. మాజీ ప్రధాని, జనతా దళ్ (సెక్యులర్) అగ్రనేత హెచ్.డి.దేవేగౌడ బిల్లును సమర్థించారు. ఎన్డీయే భాగస్వామ్యపక్షాలైన తెదేపా, జేడీయూ, శివసేన (శిందే) కూడా మద్దతిచ్చాయి.

### తీవ్రంగా వ్యతిరేకించిన ఇండియా కూటమి

వక్ఫ్ చట్ట సవరణ బిల్లు రాజ్యాంగానికి వ్యతిరేకమని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. ముస్లింలను లక్ష్యంగా చేసుకొని సమాజంలో మతపరమైన ఉద్రిక్తతలు రెచ్చగొట్టడానికి భాజపా ఈ బిల్లు తెచ్చిందని దుయ్యబట్టింది. రాజ్యసభలో కాంగ్రెస్ తరఫున చర్చను ప్రారంభించిన ఎంపీ సయ్యద్ నాసిర్ హుస్సేన్...అధికార పార్టీ దేశ ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని విమర్శించారు. సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)లో ప్రతిపక్షాలు చేసిన ఏ ఒక్క సిఫార్సు కూడా ఈ బిల్లులో చేర్చలేదన్నారు. ముస్లింలను ద్వితీయశ్రేణి పౌరులుగా పరిగణించేలా ఈ బిల్లు ఉందని ఆరోపించారు. వక్ఫ్ బిల్లు ద్వారా ముస్లింలలో విభజన బీజాలు నాటేందుకు భాజపా యత్నిస్తోందని రాజ్యసభ విపక్ష నేత, కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ధ్వజమెత్తారు. దేశంలో నెలకొన్న మతసామరస్యాన్ని దెబ్బతీయవద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బిల్లును ఉపసంహరించుకోవాలని కోరారు. అన్ని మతాలను సమానంగా చూడాలని సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ రామ్‌గోపాల్ యాదవ్ కేంద్రానికి సూచించారు. పలు సందేహాలకు తావిస్తోన్న వక్ఫ్ బిల్లుపై ప్రభుత్వానికి తొందర ఎందుకని ఆర్జేడీ ఎంపీ మనోజ్ ఝా ప్రశ్నించారు. బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించిన బిజూ జనతా దళ్ (బీజేడీ)...పార్టీ ఎంపీలకు విప్ జారీ చేయలేదు. సభ్యులు తమ ఆత్మ ప్రభోదానుసారం ఓటు వేయవచ్చని సూచించింది. అయితే, రాజ్యసభలో ఆ పార్టీ ఎంపీ ముజిబుల్లా ఖాన్...వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. ఇండియా కూటమిలోని కాంగ్రెస్‌తో పాటు డీఎంకే, ఆప్, శివసేన (యూబీటీ), వామపక్షాలు, టీఎంసీ సభ్యులు బిల్లును వ్యతిరేకించారు.

వక్ఫ్ బిల్లుపై బుధవారం లోక్‌సభలో 14 గంటలకు పైగా చర్చ జరిగింది. అనంతరం సవరణల వారీగా ఓటింగ్ ప్రక్రియ నిర్వహించారు. బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232 మంది సభ్యులు ఓటేశారు. వక్ఫ్ బిల్లు పేరును...యూనిఫైడ్ వక్ఫ్ మేనేజ్‌మెంట్ ఎంపవర్‌మెంట్, ఎఫిషియెన్సీ అండ్ డెవలప్‌మెంట్ బిల్లుగా (ఉమీద్–యుఎంఈఈడీ)గా ప్రభుత్వం పేర్కొంది. దీంతో పాటు ‘ముసల్మాన్ వక్ఫ్ (ఉపసంహరణ) బిల్లు’ను కూడా పార్లమెంటు ఉభయ సభలు ఆమోదించాయి.

# తక్షణం పనులు ఆపండి

- మొదటి పేజీ తరువాయి

ఆక్షేపణ వ్యక్తం చేసింది. చెట్ల నరికివేతకు అనుమతులు, పర్యావరణ మదింపు పత్రాలు ఉన్నాయా అంటూ నిలదీసింది. అటవీ, పర్యావరణ అంశాలకు సంబంధించిన గోదావర్మన్ తిరుమల్‌పాడ్ కేసులో కోర్టు సహాయకుడి (అమికస్‌క్యూరీ)గా వ్యవహరిస్తున్న సీనియర్ న్యాయవాది పరమేశ్వరన్ కంచ గచ్చిబౌలి భూముల్లో జరుగుతున్న చెట్ల నరికివేత పనులపై పత్రికల్లో వచ్చిన కథనాలను గురువారం ఉదయం జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం ముందు ప్రస్తావించారు. దీంతో న్యాయమూర్తి జస్టిస్ గవాయి స్పందించి.. తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్ వెంటనే క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించి మధ్యాహ్నం 3.30 గంటలలోపు మధ్యంతర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. సాయంత్రం కోర్టు పనివేళల ముగింపు సమయంలో హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన నివేదికను పరిశీలించిన అనంతరం పై విధంగా ఆదేశించారు. “హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన నివేదిక, ఫొటోలు అక్కడున్న ఆందోళనకర పరిస్థితులకు అద్దం పడుతున్నాయి. దాదాపు 100 ఎకరాలను ధ్వంసం చేయడానికి పెద్దసంఖ్యలో భారీ యంత్రాలను మోహరించారు. ఆ ప్రాంతంలో కొన్ని నెమళ్లు, జింకలు, పక్షులు కనిపించినట్లు నివేదికలో ఉంది. అక్కడ వన్యప్రాణులతో కూడిన అటవీప్రాంతం ఉందనడానికి ఇది ప్రాథమిక ఆధారం. దట్టమైన అటవీప్రాంతంలో చెరువు, దాని పక్కన జింకలు ఉన్నాయని నివేదికలో పేర్కొన్నారు. అందుకే మేం ఇది సుమోటోగా స్వీకరించడానికి తగిన కేసు అని భావించి ఇందులో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ప్రతివాదిగా చేర్చాం. ఈ కేసులోని అన్ని కోణాలతో రిట్ పిటిషన్ తయారు చేయమని అమికస్‌క్యూరీకి విజ్ఞప్తి చేశాం.

తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఈ నెల 16వ తేదీలోపు అఫిడవిట్ దాఖలు చేయాలి” అని స్టే ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రిజిస్ట్రార్ తన నివేదికతోపాటు జతపరిచిన ఫొటోలను చూపుతూ “ఇది చాలా తీవ్రమైన విషయం. మేం అన్ని కార్యకలాపాలపై స్టే విధిస్తున్నాం. ఆ స్థలంలో తదుపరి చెట్లు కొట్టేయడం కానీ, ఇతరత్రా పనులు కానీ చేపట్టకూడదు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడానికి వీల్లేదు” అని జస్టిస్ గవాయి ఆదేశించారు. ఈ ఉత్తర్వులను తూచా తప్పకుండా అమలు చేయకపోతే అందుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగతంగా బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది గౌరవ్ అగర్వాల్ బదులిస్తూ.. “ఇప్పటివరకు ఉన్న సమాచారం ప్రకారం ఈ 400 ఎకరాల భూమిని ఎన్నడూ అటవీప్రాంతంగా ప్రకటించలేదు” అన్నారు. అందుకు జస్టిస్ గవాయి స్పందిస్తూ.. “అటవీ ప్రాంతమా? కాదా? అన్నది మరిచిపొండి.. చెట్లు కొట్టడానికి అనుమతులు తీసుకున్నారా?” అని అడిగారు. అక్కడ చెరువు ఉందంటే అది నీటిప్రవాహ ప్రాంతం అయి ఉండొచ్చని పేర్కొన్నారు. ఎంత పెద్దవారైనా చట్టానికి అతీతులు కాదని స్పష్టం చేశారు. దీనికి గౌరవ్ అగర్వాల్ బదులిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఈ కేసుకు సంబంధించిన అన్ని వివరాలనూ సంపూర్ణంగా సమర్పించేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. తాము దాఖలు చేసే అఫిడవిట్‌లో అన్ని విషయాలూ వివరిస్తామని పేర్కొన్నారు.

### అటవీ ప్రాంతాల గుర్తింపునకు ముందే చెట్ల నరికివేత

తర్వాత సీనియర్ న్యాయవాది గోపాల్ శంకర్ నారాయణన్ జోక్యం చేసుకుంటూ ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న పనులు పూర్తిగా కోర్టు ధిక్కరణ కిందికి వస్తాయని పేర్కొన్నారు. అటవీ హక్కుల చట్టం–1980కి చేసిన సవరణలను సవాల్ చేస్తూ దాఖలు చేసిన కేసులో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలూ 30 రోజుల్లో కమిటీలు ఏర్పాటు చేయాలని మార్చి 4వ తేదీన ఈ కోర్టు ఆదేశించినా తెలంగాణ మాత్రం ఎలాంటి కమిటీ ఏర్పాటు చేయలేదని చెప్పారు. కమిటీని ఏర్పాటు చేశాక ఆరు నెలల్లో గోదావర్మన్ కేసును అనుసరించి అటవీ ప్రాంతాలను గుర్తించాలని కోర్టు సూచించిందని గుర్తుచేశారు. కానీ దానికంటే ముందే తెలంగాణ ప్రభుత్వం ఓ అడుగు ముందుకేసి చెట్లను నరికేస్తోందని పేర్కొన్నారు. ఆ కమిటీలు ఏర్పాటు చేయకపోతే రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన కార్యదర్శులు వ్యక్తిగత బాధ్యత వహించాల్సి ఉంటుందని సుప్రీంకోర్టు హెచ్చరించినా ఇంతవరకూ తెలంగాణలో ఏర్పాటు చేయలేదని గుర్తుచేశారు. అందుకు జస్టిస్ గవాయి స్పందిస్తూ “ఇదే నిజమైతే మీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అదే స్థలంలో చెరువు పక్కన నిర్మించే తాత్కాలిక జైలుకు వెళ్తారు” అని తెలంగాణ ప్రభుత్వం తరఫు న్యాయవాదులను ఉద్దేశించి పేర్కొన్నారు.

## పార్టీ ఫిరాయింపుల పిటిషన్లపై తీర్పు రిజర్వ్

- మొదటి పేజీ తరువాయి

వినిపించారు. ఈ కేసులో ఎనిమిది వారాల్లో తుది తీర్పు వెలువరించాలని ఆర్యమా సుందరం ధర్మాసనానికి విజ్ఞప్తి చేశారు. మరోవైపు, ఎమ్మెల్యే అనర్హత కేసులో స్పీకర్ కు గడువు విధించిన సింగిల్ బెంచ్ తీర్పు సరికాదని అభిషేక్ మను సింఘ్వీ మరోసారి కోర్టుకు తెలిపారు. స్పీకర్ నిర్ణయానికి కాల పరిమితి విధించే విషయంలో ఇప్పటి వరకు ఎలాంటి తీర్పులు లేవన్నారు. సింగిల్ బెంచ్ తీర్పును కొట్టివేసిన డివిజన్ బెంచ్ తీర్పు సరైనదేనని సమర్థించారు. ఈ విషయంపై జస్టిస్ బీఆర్ గవాయ్ స్పందిస్తూ ‘మీ దృష్టిలో రీజనబుల్ టైమ్ అంటే ఏమిటి?’ అని సింఘ్వీని ప్రశ్నించారు. న్యాయవాదులు ఇలాంటి కేసుల విషయంలో వ్యవహరించే విధానం సరికాదని అభ్యంతరం వ్యక్తం చేశారు.

## కేసీఆర్ పై 14 ఏళ్ల నాటి కేసు... కొట్టివేసిన తెలంగాణ హైకోర్టు

:బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావుకు తెలంగాణ హైకోర్టు ఊరటనిచ్చింది. ఉద్యమ సమయంలో ఆయనపై నమోదైన రైల్ రోకో కేసును కొట్టివేస్తూ హైకోర్టు తీర్పు వెలువరించింది. 2011 అక్టోబర్ 15న ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో భాగంగా సికింద్రాబాద్ లో రైల్ రోకో నిర్వహించారు.

ఈ సందర్భంగా పోలీసులు కేసు నమోదు చేసి పలువురిని అరెస్టు చేశారు. ఈ కేసు ప్రజాప్రతినిధుల కోర్టులో పెండింగ్‌లో ఉండగా, కేసీఆర్ పిలుపు మేరకు రైల్ రోకో చేపట్టారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు తెలిపారు. అయితే, రైల్ రోకో జరిగిన సమయంలో కేసీఆర్ అక్కడ లేరని ఆయన తరఫు న్యాయవాది వాదించారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం, కేసీఆర్‌పై నమోదైన కేసును కొట్టివేస్తూ తీర్పునిచ్చింది.

## మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్‌కు బాంబు బెదిరింపు

మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్‌కు బాం బు బెదిరింపులు వచ్చాయి. కలెక్టరే ట్ లో బాంబు పెట్టినట్లు ఏవోకు ఈ–మెయిల్ ద్వారా బెదిరింపులు అం దాయి. అప్రమత్తమైన అధికా రులు వెంటనే పోలీసులకు సమాచారం

అందించారు. పోలీసులు డాగ్ స్క్వాడ్‌తో కలెక్టరేట్ ఆవరణలో ముమ్మర తనిఖీలు చేపట్టారు. అయితే, అనుమానాస్పద వస్తువులేవీ కనిపించలేదని పోలీసులు తెలిపారు. తనిఖీలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. మరోవైపు, బెదిరింపులు ఎక్కడి నుంచి వచ్చాయనే విషయంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## అసెంబ్లీలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు ఆగ్రహం

- మొదటి పేజీ తరువాయి

హితవు పలికారు. కోర్టు విచారణలో ఉన్న అంశంపై వ్యాఖ్యలు చేయొద్దని సూచించారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ దాఖలైన పిటిషన్ విచారణ సందర్భంగా జస్టిస్ గవాయి ఈ వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యేల ఫిరాయింపులకు సంబంధించిన పిటిషన్ పై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. బీఆర్ఎస్ తరఫు న్యాయవాది ఆర్యమా సుందరం వాదనలు వినిపిస్తూ.. ఇటీవల అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కోర్టులో ప్రస్తావించారు. ‘రాష్ట్రంలో ఉప ఎన్నికలు రావు’ అంటూ రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడాన్ని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై జస్టిస్ బీఆర్ గవాయి తీవ్రంగా స్పందించారు. ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండి కోర్టు పరిధిలో ఉన్న అంశంపై సంయమనం పాటించాల్సిన అవసరం లేదా అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై తమకు పూర్తి గౌరవం ఉందని, మిగతా రెండు వ్యవస్థల నుంచి అలాంటి గౌరవాన్ని తాము కోరుకుంటున్నామని ఆయన అన్నారు.

### స్పీకర్ ను కూడా కోర్టులో నిలబెట్టాం..

స్పీకర్ సర్వస్వతంత్రుడని, ఆయనను కోర్టులు శాసించలేవన్న వాదనపై జస్టిస్ బీఆర్ గవాయి సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఫిరాయింపులపై న్యాయస్థానాలు చేతులు కట్టుకుని కూర్చోవాలా అని ప్రశ్నించారు. గతంలో కోర్టు ధిక్కరణ కేసులో అసెంబ్లీ స్పీకర్‌ను కోర్టులో నిలబెట్టామనే విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. ఫిరాయింపు లపై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోతే రాజ్యాంగాన్ని అవమానపరిచినట్లేనని జస్టిస్ బీఆర్ గవాయి పేర్కొన్నారు.

## మిథున్ రెడ్డికి షాకిచ్చిన హైకోర్టు

వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి ఏపీ హైకోర్టు షాకిచ్చింది. మద్యం కుంభకోణం కేసులో మిథున్ రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ ను కొట్టివేసింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో మద్యం కుంభకోణం జరిగిందని గత ఏడాది సెప్టెంబర్ 23న సీఐడీ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో తన పేరు చేర్చి అరెస్ట్ చేస్తారేమో అనే అనుమానంతో హైకోర్టును మిథున్ రెడ్డి ఆశ్రయించారు. ఈ పిటిషన్ పై మార్చి 24న హైకోర్టులో వాదనలు జరిగాయి. తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు... మార్చి 3న తీర్పును వెలువరిస్తామని... అప్పటి వరకు మిథున్ రెడ్డిని అరెస్ట్ చేయవద్దని పోలీసులను ఆదేశించింది. ఈరోజు మిథున్ రెడ్డి పిటిషన్ ను కొట్టివేస్తూ తీర్పును వెలువరించింది. వాదనల సందర్భంగా సీఐడీ తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపిస్తూ... ఈ కేసులో మిథున్ రెడ్డిని నిందితుడిగా చేర్చలేదని, ఆయనకు నోటీసులు ఇవ్వలేదని, విచారణకు హాజరు కావాలని ఆదేశించలేదని కోర్టుకు తెలిపారు. ఎఫ్ఐఆర్ లో పేరు లేనప్పుడు బెయిల్ కోరడానికి వీల్లేదని చెప్పారు.

## సునీతను ఏమైనా చేస్తారనే భయం నాలో ఉంది

:మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు గురించి ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసులో నిందితుడిగా ఉన్న వైసీపీ ఎంపీ అవినాశ్ రెడ్డి బెయిల్ పై బయట ఉంటూ సాక్షులను బెదిరిస్తున్నారని అన్నారు. వివేకా హత్య కేసులోని సాక్షులు ఒక్కొక్కరుగా ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వివేకా కూతురు సునీత ప్రాణాలకు కూడా రక్షణ లేదని షర్మిల అన్నారు. ఈ కేసులో నిందితులుగా ఉన్నవారు సునీతను ఏమైనా చేస్తారనే భయం తమలో ఉందని చెప్పారు. ఇటీవల తనకు కొన్ని విషయాలు తెలిశాయని... అవి తనను ఆలోచింపజేస్తున్నాయని అన్నారు. సునీతకు ఇద్దరు పిల్లలు ఉన్నారని చెప్పారు. అవినాశ్ బెయిల్ రద్దు చేయాలంటూ ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్ లో పలు విషయాలను పేర్కొందని షర్మిల తెలిపారు. విచారణ అధికారులను అవినాశ్ పిలిపించుకుని బెదిరించినట్టు అఫిడ విట్ లో ఉందని... తప్పుడు రిపోర్టుపై అధికారులతో అవినాశ్ సంతకాలు చేయించినట్టు ఉందని చెప్పారు. అవినాశ్ బెయిల్ పై ఉండటం వల్లే సునీతకు న్యాయం జరగడం లేదని అన్నారు. వివేకాను సునీత, ఆమె భర్త చంపించినట్టు తప్పుడు రిపోర్టు ఇచ్చారని తెలిపారు. హత్య జరిగినప్పుడు ఘటనాస్థలిలో ఉన్నది అవవినాశ్ రెడ్డేనని చెప్పారు.

## పరిటాల రవి హత్యలో జగన్ పాత్ర కూడా ఉంది

రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మీడియా సమావేశం ఏర్పాటు చేసి సంచలన ఆరోపణలు చేశారు. తన భర్త పరిటాల రవి హత్యలో జగన్ పాత్ర కూడా ఉందని అన్నారు. పరిటాల రవి హత్య కేసులో సీబీఐ జగన్ ను కూడా విచారించిందని గుర్తు చేశారు. టీవీ బాంబు గురించి మాట్లాడుతున్న వారు కారు బాంబు గురించి కూడా మాట్లాడాలని వ్యాఖ్యానించారు. రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో 45 మందిని హత్యకు గురయ్యారని ఆరోపించారు. రాప్తాడులో తోపుదుర్తి సోదరులు ముఠా కక్షలను రెచ్చగొడుతున్నారని సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓబుల్ రెడ్డి, మద్దెలచెరువు సూరి కుటుంబాలను ఫ్యాక్షనిజంలోకి లాగుతున్నారని విమర్శించారు. “తోపుదుర్తి సోదరుల మాటలు నమ్మి ఈ కుట్రలో భాగస్వామ్యం కావొద్దని కనుముక్కల ఉమ, గంగుల భానుమతికి విజ్ఞప్తి చేస్తున్నా... ఇప్పటికే మన మూడు కుటుంబాలు ఫ్యాక్షన్ కారణంగా చాలా నష్టపోయాయి. మనం కోలుకోవడానికి చాలా సమయం పట్టింది... ఇప్పుడు మళ్లీ తోపుదుర్తి సోదరులు ఫ్యాక్షన్ ఉచ్చులోకి లాగడానికి ప్రయత్నిస్తున్నారు. తోపుదుర్తి సోదరులు ఏం చెప్పినా జగన్ నమ్మేస్తున్నారు... ఐదేళ్లు సీఎంగా పనిచేసిన మీరు నిజానిజాలు తెలుసుకోరా? జగన్ శుక్రవారం నాడు పాపిరెడ్డిపల్లి గ్రామానికి వస్తానంటున్నారు... ఆయనకు శుక్రవారం కలిసొచ్చిందేమో! వచ్చేటప్పుడు జగన్ తన సూట్ కేసులో కాస్త దుస్తులు ఎక్కువగా తెచ్చుకుంటే బాగుంటుంది... లింగమయ్య కుటుంబాన్నే కాదు, మీ పార్టీ వల్ల నష్టపోయిన వారి కుటుంబాలను కూడా పరామర్శించాలి కదా! ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో ఫ్యాక్షన్ చిచ్చు పెట్టవద్దని జగన్ కు స్పష్టం చేస్తున్నా” అంటూ పరిటాల సునీత పేర్కొన్నారు.

## వడియారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి.



**ఏప్రిల్ 04 ( సీ కే న్యూస్) చేగుంట :**చేగుంట మండలంలోని వడియారం ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాధికారి రాదాకిషన్ ఆకస్మిక తనిఖీ చేశారు.
విద్యార్థులను చదవడం, రాయడం, గణితంలో చతుర్విధ ప్రక్రియలను గమనించి పలు సూచనలు చేశారు.పాఠశాల రికార్డులను పరిశీలించి సంతృప్తి చెందారు. ఎఫ్. యల్.ఎన్ తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న మూల్యాంకన ఫలితాలను ఆన్లైన్లో రికార్డు చేయాలని సూచించారు. పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు ప్రియదర్శిని ఉపాధ్యాయులు వసంత మరియు సంతోషిమాత పాల్గొన్నారు.

## విద్యార్థులపై అక్రమంగా లాఠీచార్జీలు అరెస్టులను ఖండిస్తున్నాం...

- హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడాలి..
- యూనివర్సిటీ భూములు లాక్కునే ప్రయత్నం రేవంత్ రెడ్డి సర్కార్ మానుకోవాలి..
- మూగజీవాల రోదన ప్రభుత్వానికి కనబడటం లేదా....
- బి ఆర్ ఎస్ విద్యార్థి, యువజన సంఘాల డిమాండ్..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,( సాయి కౌశిక్),ఏప్రిల్ 03,**
గత మూడు రోజులుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో రేవంత్ రెడ్డి సర్కారు అక్రమంగా విద్యార్థులను భయభ్రాంతులను గురి చేస్తూ లాఠీ ఛార్జ్ చేస్తూ ఏదో ఒక విధంగా భూములు లాక్కోవాలని ప్రయత్నం చేస్తున్నారని, కాపాడాలి అని మూగజీవాలు మొత్తుకున్నా ప్రకృతి నీ నాశనం చేయడం కోసం రేవంత్ రెడ్డి సర్కార్ కంకణం కట్టుకుందని, సెంట్రల్ యూనివర్సిటీ భూములు కాపాడాలని రాష్ట్రవ్యాప్తంగా సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలపాలని బిఆర్ఎస్ విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు కొలిపాక శివ, నియోజవర్గ నాయకులు కీసరి యువరాజు డిమాండ్ చేశారు... ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు ఆకోజు పృథ్వి, జాగు సాయిరాం, గొల్ల గణేష్, రోహిత్ పాషా ఉన్నారు.

## నీటి నిర్వహణ పద్ధతులు అమలు చేయడం మన అందరి కర్తవ్యం




**సీకే న్యూస్ ఏప్రిల్ 3 గురువారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**స్థిరమైన నీటి నిర్వహణ పద్ధతులు అవలంబించడం మన కర్తవ్యం గా ఉండాలి. పురుషోత్తం విశ్రాంత అటవీ అధికారి, ప్రభుత్వ విద్యాశాఖ, రాష్ట్రీయ ఆవిష్కార్ అభియాన్ ఆధ్వర్యంలో ధర్మసాగర్ మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు జూనియర్స్ ,సీనియర్స్ విభాగాలలో మ్యాథమెటిక్స్, సైన్స్ క్విజ్ రాత పరీక్షలు నవీన్ కుమార్ సమన్వయకర్తగా, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ రామ్ధన్ ధర్మసాగర్ మండల విద్యాధికారి మాట్లాడుతూ ఇలాంటి ప్రతిభాపాటవ పరీక్షలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో పాఠశాల దశలోనే
శాస్త్రీయ వైఖరులు పెంపందుతాయని అన్నారు. 46 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ క్విజ్ పోటీలలో సీనియర్ విభాగంలో రామ్ చరణ్ దేవనూర్, గీతిక శ్రీ తాటికాయల , జూనియర్ విభాగంలో రామ్ చరణ్ తాటికాయల ,కే నవ్య ధర్మసాగర్ ఉత్తమ ప్రతిభ కనపరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. తనంతరం హనుమకొండ జన విజ్ఞాన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థిరమైన నీటి నిర్వహణ వ్యవస్థలు" అనే విషయాల ఆ వేదిక అధ్యక్షులు విశ్రాంత అటవీ అధికారి పురుషోత్తం కీలక ఉపన్యాసం చేస్తూ స్థిరమైన నీటి నిర్వహణ వ్యవస్థ అనేది ఒక సమగ్రమైన విధానం. దీనివల్ల నీటి వనరులు సమగ్ర ఉపయోగం పునర్వినియోగం పరిరక్షణ సాధ్యమవుతుంది అని తెలియజేస్తూ, స్థిరమైన నీటి నిర్వహణ పద్ధతులు అమలు నమ్మేలా తమ రోజువారి జీవన సమస్యలకు పరిష్కారం చూసుకునేలా ఫర్ ఫీజు ఇవ్వాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు విద్యార్థులు గైడ్ టీచర్స్ పాల్గొన్నారు.

# ధర్మసాగర్ లో తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్నటువంటి సన్న బియ్యం కార్యక్రమం ప్రారంభోత్సవం



**సి.కే న్యూస్ ఏప్రిల్ 3 హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**బిజెపి, బి ఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నాయి.హెచ్ సీ యు పక్కన ఉన్న భూములపై ప్రతిపక్షాలు కావాలనే రాజకీయం చేస్తున్నాయి.ఆ భూములు ప్రభుత్వానివే అని హైకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చింది సన్న బియ్యం పంపిణీ ద్వారా 3వేల కోట్ల అదనపు భారం పడుతుంది.రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా 6వేల కోట్లతో యువతకు స్వయం ఉపాధికి ఆర్థిక సహాయం అందజేస్తున్నాం.
సంక్షేమ పథకాల అమలుకు నిధులు సమాకుర్చుకునే ప్రయత్నం చేస్తున్నాం.
కేంద్ర మంత్రులు పరిపాలన పై కనీస జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆరోపించారు.ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఎంపీడివో కార్యాలయంలోఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం 90లక్షల రేషన్ కార్డులు ఉండగా 2కోట్ల 81లక్షల 50వేల మంది లబ్ధిదారులు ఉన్నారని, ఇప్పుడు కొత్తగా వచ్చిన దరఖాస్తుల ద్వారా మరో 10లక్షల కొత్త రేషన్ కార్డులు మంజూరు కానున్నాయని మొతంగా 1కోటి రేషన్ కార్డుల ద్వారా 3కోట్ల 10లక్షల మందికి లబ్ది చేకూరానుందని తెలిపారు. ఒక్కొక్కరికి 6కిలోల చొప్పున మొత్తం సన్న బియ్యం పంపిణీకి 13వేల 500కోట్లు ఖర్చు అవుతుందని అందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా 8వేల కోట్లు అయితే కేంద్ర ప్రభుత్వ వాటా 5వేల 500కోట్లు అని తెలిపారు. కానీ బండి సంజయ్ అనే కేంద్ర మంత్రి కిలో 40రూపాయలు అయితే 30రూపాయలు కేంద్ర ప్రభుత్వం ఇస్తే 10రూపాయలు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. కనీస అవగాహన లేకుండా బండి సంజయ్ మాట్లాడటం సిగ్గు చేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజంగా బీజేపీ ప్రభుత్వానికి పేద ప్రజల పట్ల ప్రేమ ఉంటే దేశ వ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ చేసి వారి చిత్త శుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. మంచి పని చేస్తే చేయూత ఇవ్వాలని అంతేకాని విమర్శలు చేయకూడదని హితవు పలికారు.
బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు హెచ్ సీ యు భూములు ప్రభుత్వానివే అని చెప్పిన కేసీఆర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇప్పుడు ప్రభుత్వానికి కావు అనడంలో రాజకీయం తప్ప మరొకటి లేదని అన్నారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన గత ప్రభుత్వం ఇప్పుడు ఎక్కడికి వెళ్ళినా అప్పు పుట్టే పరిస్థితి లేదని తెలిపారు. ఆ భూములను అమ్మడం ద్వారా వచ్చే డబ్బు తో పేద ప్రజల సంక్షేమానికి ఉపయోగించాలని ప్రత్నిస్తుంటే ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేస్తూ ప్రభుత్వాన్ని బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. గత 10ఏళ్ల కాలంలో లక్ష కోట్లు ఖర్చు పెట్టి కట్టిన కాళేశ్వరం కుంగిపోయిందని, కాళేశ్వరం నుండి నీటిని తీసుకోకుండానే అత్యధిక సంఖ్యలో వరి ధాన్యం పడించిన్నట్లు వెల్లడించారు. 5వేల కోట్ల పూర్తి చేసే దేవాదులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేవాదుల ప్రాజెక్టుకు ప్రాధాన్యత లిస్టులో తీసుకొని పనులు త్వరితగతిన పూర్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న దేవాదులను పూర్తి చేసి నియోజకవర్గంలోని ప్రతీ ఎకరానికి సాగు నీరు అదించడమే ఎజెండా పని చేస్తున్నాని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో ముఖ్యమైన కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు మాజీ జడ్పిటిసిలు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు మాజీ వార్డ్ మెంబర్లు ప్రజలు పాల్గొన్నారు.

## వ్యవసాయ భూమి లో ఫామ్ పాండ్ నిర్మాణం రైతుల ఆర్థిక అభివృద్ధికి నాంది.

- మండల కార్యాలయాల్లో రాజీవ్ వికాసం హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలి.
- సంపదను పెంచే పరిశ్రమలను స్థాపించాలి.
- ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పనులు త్వరితగతిన చేపట్టాలి.
- అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 03,** వ్యవసాయ భూములలో ఫామ్ పాండ్ నిర్మాణం రైతుల ఆర్థిక అభివృద్ధికి నాంది అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. జిల్లాలో పురోగతిలో ఉన్న ఉపాధి హామీ పనులు, జల్ సంచెయ్ జెన్ భాగీదారి, నర్సరీలలో మొక్కల పెంపకం, త్రాగునీటి పైపుల మరమ్మత్తు పనులు, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం, అంగన్వాడీలలో విద్యుదీకరణ తదితర అంశాలపై గురువారం ఐ డి ఓ సి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరం ఉపాధి హామీ లక్ష్యాలను సాధించినందుకు అధికారులను అభినందించారు. అదేవిధంగా ఈ ఆర్థిక సంవత్సరం కూడా ఉపాధి హామీ పథకం లక్ష్యాలను త్వరితగతిన పూర్తయ్యాలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా జిల్లాలో అన్ని వ్యవసాయ భూముల్లో ఫాం పాండ్ నిర్మాణాలను చేపట్టాలన్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 52 వేల బోర్లు వ్యవసాయ భూముల్లో ఉన్నాయని, కనీసం 50 వేల ఫామ్ పౌండ్ నిర్మాణాలను చేపట్టాలన్నారు. బోర్ ఉన్న ప్రతి వ్యవసాయ భూమిలో కచ్చితంగా ఫాం పౌండ్ ఉండాలన్నారు. ఫాం పాండు నిర్మాణం ద్వారా చేపల పెంపకం, అజోల్ల పెంపకం వంటి వాటిని సాగు చేయడం ద్వారా రైతు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అన్నారు. మన జిల్లాలో చేపడుతున్న ఫాం పౌండ్ త్రవ్వకాలు, మునగ సాగు వంటి వాటిని ఆదర్శంగా ఇతర జిల్లాలు తీసుకుని ముందుకు సాగుతున్నాయని కలెక్టర్ తెలిపారు.
ఉపాధి హామీ పథకం కూలీల అందరికీ జీవనజ్యోతి మరియు జీవన సురక్ష పథకం గురించి పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని ప్రతి ఒక్కరికి ఆ పథకాల యొక్క ప్రయోజనాలు వివరించాలని అధికారులను ఆదేశించారు. ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నందువలన ఉపాధి హామీ కూలీలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో పర్యటించి కూలీలకు అన్ని సౌకర్యాలు అందుతున్నాయా లేదా అనే పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు. ఉపాధి హామీ పథకం పనులు వద్ద త్రాగునీరు, ప్రథమ చికిత్స కిట్లు, టెంట్లు ఏర్పాటు చేయాలన్నారు. జల్ సంచెయ్ , జెన్ భాగీదారి కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాలు మరియు ప్రభుత్వ స్థలాలో ఎన్ని ఇంకుడు గుంతలు త్రవ్వడానికి అవకాశం ఉందో సోమవారం లోగా నివేదికలు అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పాఠశాలలో ఉపాధ్యాయులు మరియు అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులతో కలిసి ఉద్దేశించిన పరిమాణంలో ఇంకుడు గుంతల నిర్మాణాలు సమన్వయంతో చేపట్టాలన్నారు. జిల్లాలో త్రవ్విన ఇంకుడు గుంతల చుట్టూ గోరింటాకు మొక్కలు నాటాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంకుడు గుంతలు మరియు ఫామ్ పౌండ్ వివరాలను గ్రామ మండల మరియు జిల్లా స్థాయిలో నివేదికల సమర్పించాలని ఆదేశించారు. ఇంకుడు గుంతలు నిర్మాణాల్లో జిల్లాలోని యువతను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలన్నారు. ఏ గ్రామంలో అయితే ఎక్కువ ఇంకుడు గుంతలు నిర్మాణం చేపడతారు వారిని ఆగస్టు 15 న 5 గురికి సన్మాన కార్యక్రమం చేయడం జరుగుతుంది అని తెలిపారు.
నిర్మాణం చేపట్టిన ప్రతి ఇంకుడు గుంత వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రానికి అవార్డు రావాలని అందులో మన జిల్లా అగ్రస్థానంలో నిలవడమే ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు. మే 31 వ తేదీ నాటికి అన్ని వివరాలను ఆన్లైన్లో పొందుపరచాలని ఆయన తెలిపారు.
స్వచ్ఛభారత్ లో భాగంగా మంజూరైనటువంటి మరుగుదొడ్ల నిర్మాణం వారంలోగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని నర్సరీలో ఖాళీగా ఉన్న బ్యాగులలో మందారం, మునగ మొక్కలను పెంపకం చేపట్టాలన్నారు. మునగ సాగులో మన జిల్లా తమిళనాడును మించాలన్నారు. జిల్లాలో త్రాగునీటి సమస్యల పరిష్కారం కోసం చేపడుతున్న పైప్ లైన్ల మరమ్మత్తుల వివరాలను ప్రజా ప్రతినిధులకు తెలియజేయాలని, పనులు పూర్తి చేయడంలో నాణ్యత పాటించాలని, ఇంకా ఎక్కడైనా త్రాగునీటికి అవసరమైన పైప్ లైన్ ల వివరాలను అందించాలన్నారు. సోమవారంలోగా అందించాలన్నారు.ఏప్రిల్ నెల ఆఖరి లోపు అన్ని పనులను పూర్తి చేయాలని, మారుమూల ప్రాంతాలలోని ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా జరిగేలా తగు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.
జనవరి 26న మంజూరైనటువంటి ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పనులను త్వరిత చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో మిగిలిన గ్రామాలలో కూడా లబ్ధిదారుల వివరాలను క్షేత్రస్థాయిలో పర్యటించి జాబితా తయారు చేయాలన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం ఉపయోగించుకొని సంపద పెరిగే విధంగా పరిశ్రమలు స్థాపించే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రతి మండల పరిషత్ కార్యాలయాల్లో రాజీవ్ యువ వికాసం హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయాలని, దరఖాస్తులు అందుబాటులో ఉంచాలని, పథకం కోసం దరఖాస్తు కు వచ్చిన వారి వద్ద నుంచి దరఖాస్తులను స్వీకరించి దరఖాస్తులను పూర్తి చేయడానికి ఒక అధికారిని అందుబాటులో ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. రాజీవ్ యువ వికాసం దరఖాస్తు చేసుకోవడానికి ఏప్రిల్ 14 వరకు గడువు ఉందని కలెక్టర్ తెలిపారు.
జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని, అన్ని అంగన్వాడి కేంద్రాల్లో లైట్లు, ఫ్యాన్లు ఉండే విధంగా పనులను చేపట్టాలన్నారు. చేపట్టిన పనుల వివరాలను ఫోటోలు మరియు నివేదికలు సమర్పించాలని రెండు వారాల్లో అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో విద్యుదీకరణ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.
సన్న బియ్యం పంపిణీ పథకం అమలులో భాగంగా ప్రతి మండలంలో ఒకచోట స్థానిక శాసనసభ్యులచే సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.
పెన్షన్ దారుడు ఎవరైనా చనిపోతే వారి వివరాలను ఆన్లైన్లో పొందుపరుస్తూ వెంటనే పెన్షన్ దారుని భార్య కు పెన్షన్ మంజూరు అయ్యే విధంగా వితంతు పెన్షన్ లేదా 57 సంవత్సరాలు పైబడిన వారికి వృద్ధాప్య పింఛన్ మంజూరయ్యే విధంగా ఆన్లైన్లో అప్డేట్ చేయడం ద్వారా వెంటనే భార్యకు పెన్షన్ మంజూరు అవుతుందని కాబట్టి ఎంపీడీవోలు అప్డేషన్ కచ్చితంగా చేయాలని కలెక్టర్ ఆదేశించారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, సిపిఓ సంజీవరావు, హౌసింగ్ పీడీ శంకర్, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి,మిషన్ భగీరథ ఈఈ లు నలిని, తిరుమలేష్ ,ఎస్సీ సంక్షేమ అధికారి అనసూయ, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య జీవితం నేటి తరాలకు ఆదర్శం:జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 03,**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య చూపిన స్ఫూర్తి నేటి తరాలకు ఆదర్శమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య స్ఫూర్తిని కొనసాగించాలని చెప్పారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం తలచుకోగానే మొదటగా గుర్తుకు వచ్చేది పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య అని చెప్పారు. దొడ్డి కొమురయ్య 1927 లో ఉమ్మడి వరంగల్ జిల్లా కడివెండి గ్రామంలో గొర్రె కాపరుల కుటుంబంలో జన్మించారని చెప్పారు. దొడ్డి కొమురయ్య ఒక మహోన్నత ఉద్యమానికి ఆద్యుడవడం తెలంగాణ ప్రజలకు గర్వకారణం అన్నారు. దొడ్డి కొమురయ్య అమరత్వం తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి ప్రతీక అని, భూమి, భుక్తి, విముక్తి పోరాట ఉద్యమంగా మారడానికి కొమురయ్య ప్రధాన కారణమని చెప్పారు. దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో చూపిన స్ఫూర్తిని కలెక్టర్ కొనియాడారు.



తెలంగాణ ప్రజల కొరకు మహనీయుల చేసిన త్యాగాలు నేటి తరానికి తెలియచేసేందుకు ప్రభుత్వం ఆయన జయంతి, వర్ధంతి కార్యక్రమాల ను అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దొడ్డి కొమురయ్య స్ఫూర్తి ప్రతి ఒక్కరికి తెలియాలని, మహనీయుల వర్ధంతి, జయంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వారి స్ఫూర్తిని మనమంతా కొనసాగించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఇందిరా, కలెక్టరేట్ ఏవో రమాదేవి మరియు అన్ని శాఖల జిల్లా అధికారులు, బిసి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది.

**అగ్ని ప్రమాదంలో ఒక వ్యక్తి సజీవ దహనమయ్యారు.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ అన్నపురెడ్డిపల్లి ప్రతినిధి, (సాయి కౌశిక్ ),03 ఏప్రిల్,** అన్నపురెడ్డి పల్లి మండలం ఎర్రగుంట గ్రామ పంచాయతీ పరిధిలోని తాలకదారు బంజర గ్రామంలో గత రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో అగ్నిప్రమాదం సంభవించింది.

అగ్ని ప్రమాదంలో రెండు ఇళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి.

షేక్ యాకుబ్ పాషా, గౌస్ పాషా అనే ఇద్దరు వ్యక్తుల ఇల్లు పూర్తిగా దగ్ధమయ్యాయి.

ఈ ఘటనలో గౌస్ పాషా (34) అనే వ్యక్తి సజీవ దహనం అయ్యాడు.

అర్ధరాత్రి ఒక్కసారిగా మంటలు వ్యాప్తి చెందడంతో గౌస్ పాషా ఇంట్లో నుండి బయటికి రాలేకపోయాడు.

కుటుంబ సభ్యులు అతనిని బయటకు తెచ్చేందుకు ప్రయత్నించిన మంటలు వ్యాప్తి చెందడంతో ఏమి చేయలేకపోయారు.

దీంతో అగ్నికి ఆహుతి అయ్యాడు.

మృతుడు గౌస్ పాషా భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు.

అర్ధరాత్రి సుమారు రెండు గంటల సమయంలో ఈ అగ్ని ప్రమాదం సంభవించింది.

అర్ధరాత్రి కావడంతో బాధితులు ఏం చేయాలో తెలియని దిక్కు తోచని స్థితిలో ఉండిపోయారు.

ఇంట్లోని గృహపకరణాలు పూర్తిగా దగ్ధమయ్యాయి అని, కట్టు బట్టలతోనే బయటపడ్డామని బాధితులు తమ ఆవేదన వ్యక్తం వ్యక్తం చేస్తున్నారు.

గ్రామస్తులు గ్రామపంచాయతీ ట్రాక్టర్ సహాయంతో మంటలు అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమించారు..

# లింగోజిగూడ గ్రామంలో సన్న బియ్యం పంపిణీ



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్)ఏప్రిల్ 3 :** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని గురువారం ఉదయం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధిని కోరుకునే ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఊదరి నరసింహ, కాంగ్రెస్ పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి బండమీది వెంకటేష్, 3వ వార్డు అధ్యక్షులు ఎర్రగోని లింగస్వామి యాదవ్ , కళ్లెం దయాకర్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు ఎర్రగోని నవీన్ యాదవ్, మాందోరి సురేష్, ఎర్రగోని కిష్టయ్య, బాతరాజు యాదయ్య ,ముత్యాల మహేష్ ,విద్యాసాగర్, పర్నె శంకర్ రెడ్డి, బాతరాజు దశరథ, రేషన్ బియ్యం లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# ఉచిత సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ మూడు.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలో రామాలయం వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దుకాణాల ద్వారా పంపిణీ చేస్తూ నా ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే కుంభమా అనిల్ కుమార్ రెడ్డి హాజరై ప్రారంభించారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ రేషన్ షాపులో దొడ్డు బియ్యం పంపిణీ వలన కొన్ని అవకతవకలు ఏర్పడుతున్నాయి ప్రభుత్వము ఆలోచన చేసి సన్న బియ్యం పంపిణీ చేస్తే ఎలాంటి అవకతవకలు పాల్పడ అవకాశం లేదని ఎందుకంటే దొడ్డు బియ్యం అమ్మి కొన్ని డబ్బులు కలుపుకొని సన్న బియ్యం చాలామంది తీసుకుంటున్నారు దీనివలన దళారులు చాలా దోపిడీ చేసే అవకాశం ఉన్నందున ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా తెలంగాణ ప్రజలకు సోనియాగాంధీ నిర్ణయం మేరకు సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని భారతదేశంలో సన్న బియ్యం ఇవ్వడం ఒక తెలంగాణలో మాత్రమే ఉన్నదని ఇది గర్వంగా చెప్పుకో దగ్గర విషయము అని అన్నారు ప్రతి ఒకరు ఈ సన్నబియ్యాన్ని ఎలాంటి దుర్వినియోగం చేసుకోకుండా వినియోగించుకోవాలని కోరినారు.

ఎమ్మెల్యేని డీలర్ల సంఘం ఆధ్వర్యంలో శాలువాతో సన్మానం చేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి మాజీ ఎంపీపీ రమేష్ మార్కెట్ చైర్మన్ భీమ్లా నాయక్ మత్స్యగిరి గుట్ట చైర్మన్ నరేష్ రెడ్డి మండల నాయకులు పలుసం సతీష్ పాశం సత్తిరెడ్డి కనుక కిష్టయ్య బత్తిని సహదేవు కాసుల వెంకన్న తుమ్మల శ్రీనివాస్ కొండూరు భాస్కర్ రేసు బుచ్చిరెడ్డి పులిపలుపుల రాములు పాశం స్వామి జక్క జంగారెడ్డి జాంగిర్ రమేష్ సత్యనారాయణ బత్తిని లింగయ్య కొండూరు సాయి పాలకూర్ల వెంకటేశం మల్లికార్జున్ తిరుపతయ్య ప్రభుత్వ అధికారులు ఆర్డిఓ ఎమ్మార్వో ఎండిఓ రేషన్ షాప్ జిల్లా అధికారి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామనవమి, పట్టాభిషేక మహోత్సవానికి విచ్చేయు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్టమైన చర్యలు.






**ఎస్పీ రోహిత్ రాజు.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఏప్రిల్ 03,** ఈ నెల 6 మరియు 7 తారీఖులలో భద్రాచలంలో జరగనున్న శ్రీరామనవమి మరియు పట్టాభిషేక మహోత్సవానికి ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పోలీస్ శాఖ తరపున పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు.ఇందులో భాగంగానే పార్కింగ్ స్థలాలు,కళ్యాణ మంటపం, సెక్టార్లు మరియు లడ్డూ,తలంబ్రాల కౌంటర్ల వద్దకు భక్తులు సులభంగా కనుగొని అక్కడికి చేరుకునే విధంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఒక "క్యూ ఆర్" కోడ్ ను మరియు ఆన్లైన్ లింకును రూపొందించడం జరిగిందని తెలిపారు. https://bhadrachalam.netlify.app ఆన్లైన్ లింకు ద్వారా నవమి మరియు పట్టాభిషేక మహోత్సవ తేదీలలో భద్రాచలంలో భక్తులు సులభంగా వారు చేరుకోవాల్సిన స్థలాలకు చేరుకోవచ్చునని తెలిపారు.అదేవిధంగా సుమారుగా 2000 మంది పోలీసుల తో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాట్లను చేయడం జరుగుతుందని అన్నారు.కావున భక్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పోలీసు వారికి సహకరించగలరని కోరారు.అదే విధంగా ఆ రెండు రోజులు పాటు భక్తులకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసు వారు విధించే ఆంక్షలకు భద్రాచలం పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# సన్నబియ్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

**జిల్లా పౌరసరఫరాల అధికారి వనజాత.**

**సి కె న్యూస్ వలిగొండ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 3.** వలిగొండ ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రజలందరూ కూడా ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టిందని ఈ సన్నబియ్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పౌరసరఫరాల అధికారి వనజాత అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో గురువారం మండల పరిధిలోని టేకులసోమవారం గ్రామంలో రేషన్ దుకాణంలో సన్నబియ్యం కార్యక్రమాన్ని డివిజన్ మేనేజర్ హరికృష్ణ డిటిసి బాలమణి డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు ఏలగల రాజయ్యతో కలిసి జిల్లా పౌర సరఫరాల అధికారి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్ఓ వనజాత మాట్లాడుతూ. ప్రభుత్వం అర్హులైన ప్రజలందరికీ సన్న బియ్యం పంపిణీ చేయాలన్న ఉద్దేశంతో ప్రజా పంపిణీ ద్వారా ఇకపై ప్రతి నెల దొడ్డు బియ్యం కు బదులుగా సన్నబియ్యం అందజేయడం జరుగుతుందని అన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నిర్ణయాన్ని తీసుకున్నారని తెలిపారు. సన్న బియ్యంతో పాటు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని కోరారు. రేషన్ కార్డు లబ్ధిదారులు సన్న బియ్యం పంపిణీ పై హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డీలర్ మహమ్మద్ పార్ద బేగం జహంగీర్ డీలర్ ఎర్ర కృష్ణారెడ్డి మాజీ ఉపసర్పంచ్ మల్లారెడ్డి చేగూరి వంశీకృష్ణ నారగోని రాజు కాసుల మురళి శ్రీను లబ్ధిదారులు పాల్గొన్నారు



# పారా లీగల్ వాలంటీర్లతో సమీక్షా సమావేశం.

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 03,** పారాలీగల్ వాలంటీర్లతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి గురువారం సమీక్ష సమావేశంను నిర్వహించారు. మార్చి నెలకు సంబంధించి పారా లీగల్ వాలంటీర్స్ నిర్వహించిన కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగ న్యాయ మూర్తి మాట్లాడుతూ సమాజంలో పారా లీగల్ వాలంటీర్ల బాధ్యత కీలకమని, న్యాయాన్ని మరింత చేరువ చేయడం కోసం తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించాలని తెలిపారు. కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా పిల్లల ఆశ్రమాలు మరియు వృద్ధాశ్రమాలను మరియు మానసిక వికాస కేంద్రాలలో క్లినిక్ ను ఏర్పాటు చేసి పారా లీగల్ వాలీంటర్లు అక్కడ సందర్శించి వారికి ఉన్న సమస్యలను తెలుసుకుంటూ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం పాటుపడాలని అన్నారు. ఏదైనా న్యాయ సంబంధ అంశాలను ఉన్నట్లయితే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కొత్తగూడెం వారి దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు.పారా లీగల్ వాలంటీర్స్ ప్రజలకు వారధిగా పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# సింగరేణి ఎస్ఎంఎస్ ప్లాంట్ మెటీరియల్ షిఫ్టింగ్ లో తలెత్తిన అనుమానాలు నివృత్తి చేయాలి.

- ఏరియా ఎస్ ఓ టు జిఎం డి శ్యాంసుందర్ కి వినతి పత్రం అందజేసిన సామాజిక సేవకులు కర్నే బాబురావు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 03,** సింగరేణి ఎస్ఎంఎస్ ప్లాంట్ మెటీరియల్ షిఫ్టింగ్ లో సింగరేణి సంస్థకు కాంట్రాక్టర్ నష్టం చేస్తున్నారన్న విషయంపై తలెత్తిన అనుమానాలు నివృత్తి చేయాలనీ కోరుతూ గురువారం ఏరియా ఎస్ ఓ టు జిఎం డి. శ్యాంసుందర్ కి వినతి పత్రం అందజేసినట్లు మణుగూరు సామాజిక సేవకులు కర్నే బాబురావు విలేకరులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏరియా ఎస్ఎంఎస్ ప్లాంట్ లో నిర్దేశించిన గనులకు రోజుకో పది ట్రక్కుల మిక్సింగ్ బ్లాస్టింగ్ మెటీరియల్ మందును సైట్ మిక్సింగ్ స్లాట్ (ఎస్ఎంఎస్) ప్లాంట్ నుండి ఎక్స్ ప్లోజివ్ క్యారియర్ల ద్వారా పంపిస్తున్నారు. దానితో పాటు ప్లాంట్లోనేఆరు వందల లీటర్ల వాటర్ ను కూడా దొంగ చాటుగా నింపుకొని మొత్తం నీళ్లతో కలుపుకుని మెటీరియల్ గానే లెక్కలోకి చూపిస్తున్నారన్నది బాబురావు అనుమానాన్ని వెలిబుచ్చారు. నిబంధనల ప్రకారం వే బ్రిడ్జి లో కాటా వేయకుండా వాటర్ పట్టొద్దని గతంలో ఉన్న డైరెక్టర్లు అన్ని ఏరియాల జిఎం లకు ఆదేశాలు ఇచ్చి ఉన్నారు కానీ అందుకు విరుద్ధంగా మణుగూరు ఎస్ఎంఎస్ ప్లాంట్ కాంట్రాక్టర్ అధికారుల కళ్ళుగప్పి లేదా వారితో అవగాహన కలిగి ఉన్నారో తెలియదు సింగరేణి సంస్థకు నష్టం చేస్తున్నారన్నారు. ఒక ట్రక్కు కొచ్చి ఆరు వందల లీటర్లు అంటే సుమారుగా ఆరు టన్నులు ఆ విధంగా పది ట్రక్కులకు నెలకు రెండు లక్షల రూపాయల పైచిలుకు కాంట్రాక్టర్ కి లబ్ధి చేకూరూతున్నదన్నారు. అంటే ఆమెరకు కంపెనీకి కూడా నష్టం జరుగుతున్నదని అర్థం చేసుకోవాలన్నారు. ఇదంతా ఎస్ఎంఎస్ ప్లాంట్ మేనేజ్మెంట్ మరియు సింగరేణి సెక్యూరిటీ విభాగం నిఘా లోపమా ఇలాంటి విషయాలు మాలాంటి వారికి యోగుల ద్వారా తెలిసి సంస్థ శ్రేయోభిలాషులుగా ప్లాంట్ అధికారుల దృష్టికి తీసుకుని వెళదామా అంటే అక్కడ ఒక అతి అధికారి అతి చేష్టలు మాలాంటి వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నాయన్నారు. నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాల సాధనలో ఎండి బలరాం పిలుపుకు స్పందించి జనరల్ మేనేజర్ల నుండి జనరల్ మజ్దూర్ల వరకు ఇతర ఉన్నతాధికారులు కార్మికులు అధికారులు సూపర్వైజర్లు, కాంట్రాక్ట్ కార్మికులు తారతమ్యం లేకుండా పగలనకా రాత్రనక ఉత్పత్తి లక్ష్యాల సాధనకు కష్టపడి పనిచేస్తుంటే ఇలాంటి కాంట్రాక్టర్ల స్వార్థానికి కంపెనీ నష్టానికి గురవుతోందనీ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.తను సేకరించిన సమాచారాన్ని ఏరియా యాజమాన్యానికి అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ అంశంపై వెంటనే సింగరేణి విజిలెన్స్ అధికారులతో సమగ్ర దర్యాప్తు జరిపించి వాస్తవం అయితే ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేవిధంగా బాధ్యులపై కఠినమైన చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా ఎస్ఎంఎస్ ప్లాంట్ లో అతిచేష్టల అధికారిపై కూడా యాజమాన్యం దృష్టిపెట్టాలని ఆయన ఆ వినతిపత్రం లో యాజమాన్యాన్ని కోరినట్లు తెలిపారు.

## కొత్తగూడెం నియోజవర్గ బీఎస్పీ అధ్యక్షుడుగా కురుమేల్ల శంకర్ నియమాకం.

- అభినందనలు తెలిపిన కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు.
- పార్టీలోకి ఆహ్వానించిన. బిఎస్పి పార్టీ జిల్లా అధ్యక్షులు తడికేల శివకుమార్



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 03,
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. చుంచుపల్లి మండల పరిధిలోని. బీసీ సంక్షేమ సంఘం ఆఫీసు నందు. బీసీ నాయకుడు. ఉద్యమకారుడు. కొత్తగూడెం నియోజకవర్గంలోని ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తి. నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ. ప్రజా సమస్యలపై పోరాడుతున్న వ్యక్తి. బీసీ సంఘాన్ని ముందుకు తీసుకుపోయిన వ్యక్తి. ఎన్నో ఉద్యమాలకు శ్రీకారం చుట్టి. బీసీ సంఘాన్ని బలోపేతం చేసిన యువ నాయకుడు. తీన్మార్ మల్లన్న స్ఫూర్తితో. ముందడుగు వేస్తున్న. మన యువ నాయకుడు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి. ప్రజల కష్టసుఖాలు ఎదిగిన నేత. ఈరోజు బీఎస్పీ పార్టీ ఆయన చేసిన సేవలు గుర్తించి. కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులుగా. నియమించడం జరిగింది. నాయందు నమ్మకముతో. ఈ పదవి ఇచ్చినందుకు. పార్టీ అధిష్టానానికి. జిల్లా అధ్యక్షుడికి. రుణపడి ఉంటాను అని. ఈ నియోజకవర్గం లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని. ఆయన అన్నారు. ఇకనుంచి. కాంగ్రెస్ పార్టీ. ప్రవేశపెట్టిన 6 గంట గ్యారెంటీలో భాగంగా. ప్రజల్లో మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీపై. గలమెత్తి కొట్లాడే యువ నాయకుడు. ప్రజల పక్షాన కొట్లాడే నాయకుడు. ఈ నియోజకవర్గంలో పని చేయడానికి వచ్చిన. మన యువ నాయకుని నియోజకవర్గ ప్రజలు ఆస్వాదించాలని. ఆయనకు మద్దతుగా అండదండ లాగా ఉండాలని. ఈ నియోజకవర్గంలో ప్రజలను. కోరుకుంటున్నాను. బిఎస్పి పార్టీ జిల్లా అధ్యక్షులు తడికేల శివకుమార్.

## సన్న బియ్యం పంపిణీ చేసిన సోలిపురం సాగర్ రెడ్డి.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 03.
వలిగొండ మండల పరిధిలోని మాందాపురం గ్రామంలో రేషన్ దుకాణంలో సన్న బియ్యం మాజీ సర్పంచ్ సోలిపురం సాగర్ రెడ్డి ఆర్ఐ కరుణాకర్ రెడ్డి పాల్గొని సన్న బియ్యం పేదలకు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ కోసం ప్రభుత్వం కిలోకు రూ.40 వరకు ఖర్చు చేసిందని, ధనవంతులు తినే సన్నబియ్యం ఇకపై పేదలు కూడా తినే రోజులు వచ్చాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కుసంగి రాములు బద్దం ప్రభాకర్ రెడ్డి వెంకట్ రెడ్డి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 3 .
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలో రామాలయం వద్ద గట్టు నరసయ్య సుజాత డీలర్ షాపు దగ్గర తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దుకాణాల ద్వారా పంపిణీ చేస్తూ నా ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే కుంభమా అనిల్ కుమార్ రెడ్డి హాజరై ప్రారంభించారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ రేషన్ షాపులో దొడ్డు బియ్యం పంపిణీ వలన కొన్ని అవకతవకలు ఏర్పడుతున్నాయి ప్రభుత్వము ఆలోచన చేసి సన్న బియ్యం పంపిణీ చేస్తే ఎలాంటి అవకతవకలు పాల్పడ అవకాశం లేదని ఎందుకంటే దొడ్డు బియ్యం అమ్మి కొన్ని డబ్బులు కలుపుకొని సన్న బియ్యం చాలామంది తీసుకుంటున్నారు దీనివలన దళారులు చాలా దోపిడీ చేసే అవకాశం ఉన్నందున ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా తెలంగాణ ప్రజలకు సోనియాగాంధీ నిర్ణయం మేరకు సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని భారతదేశంలో సన్న బియ్యం ఇవ్వడం ఒక తెలంగాణలో మాత్రమే ఉన్నదని ఇది గర్వంగా చెప్పుకో దగ్గర విషయము అని అన్నారు ప్రతి ఒకరు ఈ సన్నబియ్యాన్ని ఎలాంటి దుర్వినియోగం చేసుకోకుండా వినియోగించుకోవాలని కోరినారు.

ఎమ్మెల్యేని డీలర్ల సంఘం ఆధ్వర్యంలో శాలువాతో సన్మానం చేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి మాజీ ఎంపీపీ రమేష్ మార్కెట్ చైర్మన్ భీమ్లా నాయక్ మత్స్యగిరి గుట్ట చైర్మన్ నరేష్ రెడ్డి మండల నాయకులు పలుసం సతీష్ పాశం సత్తిరెడ్డి కనుక కిష్టయ్య బత్తిని సహదేవు కాసుల వెంకన్న తుమ్మల శ్రీనివాస్ కొండూరు భాస్కర్ రేసు బుచ్చిరెడ్డి పులిపలుపుల రాములు పాశం స్వామి జక్కు జంగారెడ్డి జాంగిర్ రమేష్ సత్యనారాయణ బత్తిని లింగయ్య కొండూరు సాయి పాలకూర్ల వెంకటేశం మల్లికార్జున్ తిరుపతయ్య ప్రభుత్వ అధికారులు ఆర్డిఓ ఎమ్మార్వో ఎండిఓ రేషన్ షాప్ జిల్లా అధికారి తదితరులు పాల్గొన్నారు.

## దేశ చరిత్రలోనే తెలంగాణ ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం చరిత్మాత్మక నిర్ణయం

-మాజీ కౌన్సిలర్ పడిగల రేణుక ప్రదీప్



సికె న్యూస్ భువనగిరి మండల ప్రతినిధి (శ్రీనివాస్) ఏప్రిల్ 3:భువనగిరి పట్టణ 23వ వార్డు ఇందిరానగర్ లో తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేద ప్రజలకు పౌర సరఫరాల శాఖ రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం 23వ వార్డు మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్లు బర్రె జహంగీర్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్ స్థానిక మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ పాల్గొని వార్డులోని ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో 10 లక్షల రేషన్ కార్డులు ద్వారా మూడు కోట్ల మందికి పైచిలుకు ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం చరిత్రత్వాత్మకం దేశ చరిత్రలోనే తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారథంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేద ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చేస్తుందని అన్నారు.గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో చేసిన అప్పులకు వడ్డీలు కడుతూ కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహచర మంత్రివర్గ సభ్యులందరూ నిరంతరం శ్రమిస్తూ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఒక వైపు రాష్ట్రంలో లోటు బడ్జెట్ ఉన్న ప్రజల ఆకలి తీర్చాలని సంకల్పంతో దేశంలోనే తెలంగాణ ప్రజలకు కొత్తగా పది లక్షల రేషన్ కార్డులతో పాటు సన్న బియ్యం ఇవ్వడం, ఐదు లక్షల మందికి నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాసం పథకం కింద 6000 కోట్ల రుణాలు ఇవ్వడం, 60 వేల మందికి నూతనంగా ఉద్యోగాలు కల్పించడం ఇంకా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కుట్రలు చేసిన ఎన్ని విమర్శలు చేసిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటూ సంక్షేమాన్ని రాష్ట్ర అభివృద్ధికి జోడెద్దులుగా ముందుకు తీసుకుపోవడం జరుగుతుందని అన్నారు. అతి త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభించడం రేషన్ కార్డులను అందించే కార్యక్రమం జరుగుతుందని ఇప్పటికే రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ 500 కు గ్యాస్ సిలిండర్ సబ్సిడీ ఆరోగ్యశ్రీ పథకాన్ని 10 లక్షల వరకు వేయించి పేద ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేసుకొనేటట్లుగా వెసులుబాటు కల్పించడం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని కోరడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో బుషపాక బిక్షపతి నర్సింగరావు మల్లేష్ అనిల్ బర్రె ప్రభాకర్ గంగారం రమేష్ స్వామి తోట మహేందర్ నువ్వుల రాజు పార్వతమ్మ సునీత లావణ్య లక్ష్మి మంజుల పద్మ సుజాత కృష్ణవేణి హేమలత ఎల్లమ్మ ఝాన్సీ మమత లావణ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఉద్యమకారుల చైతన్య యాత్రను విజయవంతం చేయాలి.



సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 3. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జి జోగు అంజన్న మీడియాతో మాట్లాడుతూ.

శుక్రవారం రోజు హైదరాబాదులో ఉద్యమకారుల చైతన్య యాత్ర ప్రారంభించి బీబీనగర్ మీదుగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు జనగామ వరంగల్లు నుండి పాలకుర్తి వరకు జరిగే తెలంగాణ ఉద్యమకారుల చైతన్య యాత్రను విజయవంతం చేయాలని, ఉద్యమ కళాకారులను ఆయన కోరినారు,రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడక ముందు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఉద్యమకారుల కుటుంబాలను ఆదుకోవాలని మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు అందజేయాలని,జూన్ రెండో తేదీ వరకు అమలు జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం చర్య తీసుకోవాలని, మీడియా ద్వారా కోరినారు, ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా మహిళా అధ్యక్షురాలు గంధ మల్లమ్మ జిల్లా అధ్యక్షులు గంధమల్ల బాలయ్య గౌడ్ గౌరవ అధ్యక్షులు కళ్లెం లక్ష్మారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి కదిరేని స్వామి తదితరులు ఉద్యమకారులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

- డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డిసౌజన్యంతో.



సికె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజుఏప్రిల్ 3.
యాదాద్రి భువనగిరి జిల్లా మండల పరిధిలోని ఆరూరు గ్రామానికి చెందిన మన్యం లింగయ్య గుండెపోటుతో మృతి చెందగా మృతుని కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ మాజీ ఉప సర్పంచ్ సుక్క ముత్యాలు కే కరుణాకర్ సెట్ , డి అంజయ్య చారి, ఎం ముత్యాలు బి శ్రీశైలం ఆర్ సత్తయ్య సిహెచ్ శ్రీనివాస్ కే నరేష్ పి సంపత్ జి లక్ష్మణ్ మర్రి నరసింహ యం మొగులయ్య ఏ స్వామి ఎండి షరీఫ్ వెలిమినేటి పెంటయ్య కె కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు

## దేవి సారీ సౌజన్యంతో వాటర్ ఫిల్టర్ ను ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే కుంభం



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 3. యాదాద్రి భువనగిరి వలిగొండ మండలం గోకారం గ్రామంలో దివీస్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్ ను ప్రారంబించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల నాయకులు నూతి రమేష్ గుండు దానయ్య పాలకూర్ల వెంకటేశం గ్రామ ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## పాత పాల్వంచలో అనాజ్ రైస్ ఇండస్ట్రీ (మిల్లు) ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న కొత్వాల.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 03,పాత పాల్వంచకు చెందిన మహ్మద్ మోసిన్ ఆధ్వర్యంలో పాత పాల్వంచలో అనాజ్ రైస్ ఇండస్ట్రీ పేరుతొ రైస్ మిల్లును నిర్మించారు. సుమారు 15 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ రైస్ మిల్లును గురువారం ప్రారంభించారు.

ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి విమలాదేవి దంపతులులి పాల్గొన్నారు. రైస్ మిల్లు ప్రాంతాన్ని పరిశీలించారు.

ఈ సందర్భంగా కొత్వాల దంపతులు రైస్ మిల్లు యజమానిని శాలువా, బొకేలతో సత్కరించి అభినందించారు. కొత్వాల మాట్లాడుతూ పాత పాల్వంచలో భారీ వ్యయంతో రైస్ మిల్లు నిర్మించడం శుభపరిణామమని, దీని వలన ఎంతో మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమాల్లో రైస్ మిల్లు యజమాని మహ్మద్ మోసిన్ తోపాటు ఎం డి యుసుబ్, ఎం డి సర్వర్, మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, యర్రంశెట్టి మధు, కందుకూరి రాము, సయ్యద్ యాకుబ్, సయ్యద్ వజీర్, సయ్యద్ నజీర్, ఖాజామియా, పులి సత్యనారాయణ, సయ్యద్ జానిమియా, సయ్యద్ ఖాజామియాలి, తదితరులు పాల్గొన్నారు.

## శివారు కాలనీలలో నిఘా పెంచాలి..

- దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మి.
- పట్టణ ఎస్ఐ ని అభినందించిన దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఏప్రిల్ 03,భద్రాచలం పట్టణ వ్యాప్తంగా ఉన్న శివారు కాలనీల లో సాయంత్రం వేళ పెట్రోలింగ్ నిర్వహించి ఆ ప్రాంతాలపై నిగ పెంచాలని దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మి కోరారు. గురువారం ఆ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ ఎస్సై రామకృష్ణ ను కలిసి పలు సమస్యలపై విన్నపించారు. నాలుగు రాష్ట్రాలకు సరిహద్దుగా ఉన్న భద్రాచలం పట్టణంలో యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నారని మైనర్లు కూడా మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణం లోని శివారు ప్రాంతాలలో రాత్రివేళ ఆడపిల్లలు తిరగాలంటే ఆందోళనకర పరిస్థితులను ఏర్పడుతున్నాయని శివారు ప్రాంతాలలో పోలీసు వాహనాలను అర్ధరాత్రి వేళ పర్యటించి శాంతి భద్రతల పెంపొందించేందుకు కృషి చేయాలని కోరారు. యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్లు ఏర్పాటు చేయాలని అటువంటి కౌన్సిలింగ్ నిర్వహణ కార్యక్రమాలకు దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ సహకరిస్తుందని తెలిపారు అనంతరం ఎస్సై రామకృష్ణను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ లో విద్యార్థుల ప్రతిభ



పలమనేరు ఏప్రిల్ 3 సి కె న్యూస్: పలమనేర్ లోని, శ్రీ చైతన్య పాఠశాలలో, ఐ ఎన్ టి ఎస్ ఓ సెకండ్ లెవెల్, ప్రతిభా పోటీల్లో, విద్యార్థులు ప్రతిభ చాటినట్లు ప్రిన్సిపల్ వి సుభాని తెలిపారు. ఈ మేరకు విద్యార్థులకు, అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ....విద్యార్థిని రమ్యశ్రీ గ్రాండ్ షిఫ్ట్ పొందగా, డివి తేజేష్ రెండవ స్థానాల్లో నిలిచారన్నారు. 150 మంది బంగారు పతకాలు సాధించారని తెలియజేశారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ చక్రధర్, కోఆర్డినేటర్ రవి, ప్రిన్సిపల్ సుభాని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన, కాంగ్రెస్ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి





**ఏప్రిల్ 03 ( సీ కే న్యూస్ ) చేగుంట :**తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సన్న బియ్యం పథకాన్ని, గురువారం నాడు చేగుంట మండల కేంద్రంలో, సన్న బియ్యం కార్యక్రమాన్ని, తెల్లరేషన్ కార్డు లబ్ధిదారులకు, దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి గురువారం ప్రారంభించి చేగుంట పట్టణంలో గల చౌకధరల దుకాణంలో లబ్ధిదారులకు సన్న బియ్యం బియ్యం పథకాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణలోని ప్రజలందరికీ సన్నబియ్యాన్ని తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి లబ్ధిదారులకు, దొడ్డు బియ్యాన్ని అందించిన విధంగానే ఒక్కరికి, 06 కిలోల చొప్పున, ప్రభుత్వం అందించడం జరిగింది, ఎక్కడైనా అవకతవకలు జరిగితే చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ ని ఆదేశించారు. తాసిల్దార్ శ్రీకాంత్ మాట్లాడుతూ అర్హులందరికీ సన్న బియ్యం, అందిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులు సన్నాలు పండించాలనీ,వారు కోరారు, సన్న రకమైన వడ్లు పండించిన,రైతులకు, ఒక క్వింటాల్ కు బోనోస్, 500, రూపాయలు, అదనంగా అందిస్తామన్నారు. సన్న వడ్లు బిల్లింగ్ చేసి ఈ పథకాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. ఎక్కడైనా పొరపాట్లు జరిగితే లబ్ధిదారులు అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లాలోని ఎంఎల్ఎస్ పాయింట్లలో సరిపడ సన్న బియ్యం అందుబాటులో ఉంచినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేగుంట మండల్ కాంగ్రెస్ పార్టీ మండల్ అధ్యక్షులు వడ్ల నవీన్, మండల్ తాసిల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో చిన్నారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మసాయి పెట్ శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్, పి ఎ సి ఎస్ భాగయ్యా, మ్యాకల పరమేష్, వెంగల్ రావు, భాస్కర్, సంద్రుగు శ్రీకాంత్, సాయికుమార్ గౌడ్, మోహన్ నాయక్, డీలర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వలస కార్మికుడు ప్రమాదశాత్తు, మృతి




**ఏప్రిల్ 04 ( సీ కే న్యూస్) చేగుంట** :చేగుంట మండల్ చిటోజిపల్లి గ్రామ పరిధిలో గల జీటెక్ కంపెనీలో
బూంది,బాగెల్, తండ్రి జై సింగ్, బగేల్, వయసు 40, ఆదివాసి, వృత్తి కూలిపని, గ్రామము కోద్రి పాల్, చేంది సూర్ మండల్, సుక్మాజిల్లా చతిస్ గడ్, గతనెల రోజుల నుండి చిటొజిపలీ గ్రామ పరిధిలో జీటెక్ కంపెనీలో సెంట్రింగ్ పనిచేస్తూ జీవనం సాధిస్తునాడు రోజు మాదిరిగానే, బుధవారం, నాడు ప్రతి రోజులాగే పనిచేస్తుండగా సాయంత్రం, 05 గంటల సమయంలో ప్రమాదవశాత్తు కాలుజారి బిల్డింగ్ పై నుండి క్రింది పడడం జరిగింది, అక్కడ పనిచేస్తున్న కార్మికులు, వెంటనే నార్సింగి హాస్పిటల్ కు తరలించారు,డాక్టర్ పరిశీలించి చనిపోయినాడు అన్ని, నిర్ధారించారు, డాక్టర్ తెలిపారు, మృతిని చిన్నాన్న కొడుకు, విజయ్ భగెలె తండ్రి కమల్, ఫిర్యాదు మేరకు జి చైతన్య కుమార్ రెడ్డి, సబ్ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినారు

# జె పి సి సభ్యులు పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ కు ధన్యవాదాలు

**తెలిపిన భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా సాంస్కృతిక శాఖ కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి**



**సి కే న్యూస్ షాద్ నగర్:ఏప్రిల్ 3:** భారత ప్రధాని నరేంద్ర మోడీ మరియు జె పి సి కమిటీ సభ్యులు మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా నాయకులు కర్రెడ్ల నరేందర్ రెడ్డి.తాను మాట్లాడుతూ వక్ఫ్ బోర్డ్ బిల్లు సవరణ ఆమోదం ఎంతో ఆనందనియమని వ్యక్తం చేశారు. భారతదేశంలో ప్రభుత్వ భూముల కన్నా వక్ఫ్ బోర్డ్ భూములు మూడో స్థానంలో ఉందని ఆ భూములను కొంతమంది మైనార్టీ పెద్దలు మాత్రమే అనుభవిస్తున్నారని, బీద మైనార్టీలకు అన్యాయం జరుగుతూ వస్తుందని ఈ సవరణతో బీద మైనారిటీలకు కూడా న్యాయం జరుగుతుందని వ్యక్తం చేశారు. భారతదేశంలో ఒకే న్యాయం అనే చట్టాన్ని విరుద్ధంగా వక్ఫ్ బోర్డ్ వారికి అనుకూలంగా ఉన్నది. అప్పటి రాజకీయ స్వార్థాలకు అనుకూలంగా మైనార్టీలకు ప్రత్యేకమైన హోదా ఇవ్వడం ఎంతో దురదృష్టం. ఈ సవరణతో ప్రజలందరూ సంబరాలు చేస్తూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# రైతులు నేరుగా రైతుబజార్ లో కూరగాయలు అమ్ముకునేలా చర్యలు: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

- **దళారులకు రైతు బజార్లో అవకాశం ఇవ్వకూడదు**
- **మొక్కజొన్న పంట కొనుగోలుకు అవసరమైన చర్యలు చేపడతాం**
- **44వ డివిజన్ శ్రీరామ్ నగర్ లో పునఃనిర్మించిన రైతు బజార్ ను ప్రారంభించిన మంత్రి తుమ్మల**

**సి కె న్యూస్ ప్రతినిధి:**రైతులు తాము పండించిన కూరగాయలను నేరుగా రైతు బజార్ లో అమ్ముకునేందుకు వీలుగా చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

గురువారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి ఖమ్మం నగరం 44వ డివిజన్ శ్రీరామ్ నగర్ లో మున్సిపల్ సాధారణ నిధులు 58.50 లక్షలతో షెడ్లు, ప్లాట్ ఫాంలను నిర్మించి రైతు బజార్ ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ కూరగాయలు పండించే రైతులు సొంతంగా నేరుగా అమ్ముకునేందుకు సౌకర్యంగా ఉండాలని గతంలో ఏర్పాటు చేసిన రైతు బజార్ లో నేడు ఫ్లాట్ ఫాం, షెడ్లు నిర్మించి ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. పేద రైతుల కోసం కలెక్టర్ మంచి హృదయంతో ఈ పనులు పూర్తి చేశారని తెలిపారు.

మార్కెట్ లో పంట పండించే రైతులకు మాత్రమే స్థానం ఇవ్వాలని, దళారులకు ఎట్టి పరిస్థితిలో అవకాశం ఇవ్వకూడదని, ఖమ్మం చుట్టుపక్కల ఉన్న రైతులు నేరుగా వచ్చి అమ్ముకోవాలని, అప్పుడు రైతులకు ఒక రూపాయి మిగలడంతో పాటు స్థానిక ప్రజలకు తాజా కూరగాయలు అందుబాటులోకి వస్తాయని అన్నారు.

మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను త్వరలోనే ప్రారంభించేలా మార్కెటింగ్ శాఖ సంచాలకులకు ఆదేశాలు అందిస్తామని అన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రైతుకు వచ్చే లాభాలు పెంచేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా రైతు బజార్ ప్రారంభించామని అన్నారు. రైతులు ఏ పంటలు పండించాలి, ఎలా పండించాలి అనే అంశాలపై దృష్టి సారించి లాభసాటి సాగు గురించి జిల్లాలో మంత్రి ప్రత్యేక దృష్టి పెట్టారని కలెక్టర్ తెలిపారు.



మధ్యవర్తులను నివారిస్తూ రైతులకు అధిక లాభం లభించేలా రైతు బజార్ లను ఏర్పాటు చేశామని, 35 లక్షలతో గాంధీ చౌక్ వద్ద మరో మార్కెట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, మరో నెల రోజులలో ఆ మార్కెట్ సిద్ధం చేస్తామని అన్నారు. ఈ రైతు బజార్ వద్ద రైతులు నుంచి నేరుగా వినియోగదారులు కూరగాయలను కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్లు, రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చివరి గింజ వరకు ధాన్యం మద్దతు ధరపై కొనుగోలు....

- **రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**
- **సన్న వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ చెల్లిస్తుంది**
- **25 లక్షల 65 వేల మంది రైతన్నలకు 20 వేల 687 కోట్ల రూపాయలతో 2 లక్షల వరకు రుణమాఫీ**
- **కూసుమంచి మండలం నాయకన్ గూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్ - 3 :**రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధరపై ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.

గురువారం మంత్రి, కూసుమంచి మండలంలో పర్యటించారు. ముందుగా మంత్రివర్యులు కూసుమంచి మండలం నాయకన్ గూడెంలోని గంగమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారిని దర్శించుకొని నాయకన్ గూడెంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ఇందిరమ్మ రాజ్యంలో రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పించామని, రైతును రాజు చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గడిచిన సంవత్సర కాలంలో 25 లక్షల 65 వేల రైతన్నలకు 20 వేల 687 కోట్ల రూపాయలతో 2 లక్షల వరకు రుణమాఫీ పూర్తి చేసామన్నారు.

గత ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిన రైతు బంధు నిధులను ప్రజా ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు. దేశ చరిత్రలో మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని, గత వానాకాలం పంటకు దాదాపు 1700 కోట్ల రూపాయలు బోనస్ అందించామని అన్నారు. యాసంగిలో కూడా సన్న రకం ధాన్యానికి బోనస్ చెల్లించి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని అన్నారు.

గత ప్రభుత్వాలు వరి పంటపై నియంత్రణ పెట్టాయని, ప్రజా ప్రభుత్వంలో మన రైతులు పండించిన ధాన్యాన్ని విదేశాలకు ఎగుమతి చేస్తున్నామని మంత్రి తెలిపారు. రైతు భరోసా పెండింగ్ నిధులను త్వరలో రైతుల ఖాతాలలో జమ చేస్తామని అన్నారు. రాష్ట్రంలో నీటి సమస్య రాకుండా రైతుల పొలాలకు సాగునీరు సరఫరా చేస్తున్నామని అన్నారు.

గత వానాకాలం పంట సమయంలో రికార్డు స్థాయిలో వరి పంట పండిందని అన్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వానాకాలం, యాసంగి ధాన్యం మన రాష్ట్రంలో పండుతుందని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతన్నల దగ్గర నుంచి పంట కొనుగోలు చేస్తామని రైతులు ఎవరు అనవసర ఆందోళనకు గురి కావద్దని అన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వానాకాలం సీజన్ లో నాయకన్ గూడెంలోని 250 రైతుల నుంచి 12 వేలకు పైగా క్వింటాళ్ల ధాన్యాన్ని మద్దతు ధరపై కోనుగోలు చేయడం జరిగిందని అన్నారు. సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు.

మన జిల్లాలో పండించిన సన్న రకం ధాన్యానికి బోనస్ చెల్లించి కొనుగోలు చేసిన తర్వాత వాటిని రైస్ మిల్లుల ద్వారా బియ్యం చేసి ప్రజలకు ఉచితంగా రేషన్ సరఫరా చేస్తున్నామని, సంవత్సరానికి సరిపడా సన్న రకం బియ్యం



నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

మన జిల్లా రైతన్నల కృషి ఫలితంగా ఇతర జిల్లాలకు కూడా సన్న రకం బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. యాసంగి పంట ఎండిపోకుండా మంత్రి ప్రత్యేకంగా పర్యవేక్షించారని, చివరి భూములకు నీరు అందేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని అన్నారు.

గత యాసంగి కంటే అధికంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రెండు లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా ఉందని అన్నారు. చివరి గింజ వరకు మద్దతు ధరపై కొనుగోలు చేస్తామని రైతులు అనవసర వదంతులు నమ్మకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్ద విక్రయించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, అడిషనల్ డిఆర్డీవో నూరొద్దీన్, తహసీల్దార్ కరుణశ్రీ, ప్రజాప్రతినిధులు, పోలీస్ అధికారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మాయి పుడితే పండగ చేసుకోవాలి... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- **మన ఇంట్లో పుట్టిన ఆడపిల్లలకు మగ పిల్లలతో సమానంగా అవకాశాలు కల్పించాలి.**
- **కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామంలో ఆడపిల్ల జన్మించిన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి స్వీట్ బాక్స్ అందించి, శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్**
- **జిల్లాలో మరో 20 చోట్ల ఆడపిల్లలు పుట్టిన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధికారులు**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్ -3:**అమ్మాయి పుడితే ఇంటిల్లిపాది పండగ చేసుకోవాలనీ, అదృష్టం ఉన్న వాళ్లకు మాత్రమే ఆడపిల్లలు పుడతారని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

ఆడపిల్లలు జన్మించిన తల్లిదండ్రులు భారంగా కాకుండా వరంలా భావించాలని, ఆడపిల్ల పుట్టడం అదృష్టమని తెలుపుతూ గత బుధవారం నాడు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మా పాప - మా ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని రూపొందించి ప్రారంభించడం జరిగింది. ఇందులో భాగంగా కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామంలోని ఉండేటి అమృత సుధాకర్ దంపతులకు 18 ఫిబ్రవరి, 2025న ఆడపిల్ల పుట్టిన విషయం తెలిసి, వారి ఇంటికి గురువారం నాడు జిల్లా కలెక్టర్ వెళ్లి పాప తల్లిదండ్రులతో పాటు అత్తా, మామలను కలిసి స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్ అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, మన ఇంట్లో పుట్టిన ఆడపిల్లలకు మగ పిల్లలతో సమానంగా విద్య, వ్యాపార, ఆస్తి, అవకాశాలలో భాగం కల్పించాలని అన్నారు. అబ్బాయిలతో సమానంగా ఆడపిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, మంచి విద్య, ఇతర ప్రాంతాలకు వెళ్లి ఏదైనా సాధించేందుకు అవకాశం, ప్రోత్సాహకాలు అందజేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

అమ్మాయి ఆశించిన మేరకు చదువుకున్న తర్వాత ఉద్యోగం లేదా వ్యాపారంలో స్థిరపడి సొంత ఆదాయ వనరులు సంపాదించుకున్న తర్వాత మాత్రమే పెళ్ళి గురించి ఆలోచించాలని, ఆడపిల్లల భావాలకు గౌరవం ఇవ్వాలని తెలిపారు.

పురుషుల మధ్య వ్యత్యాసం సమాజంలో తొలగించాలని, అమ్మాయి పుడితే అదృష్టంగా భావించాలని కలెక్టర్ సూచించారు.

జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారులు వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి, మంచి సందేశం అందించాలని, మహాలక్ష్మి ఇంట్లో పుట్టినందుకు శుభాకాంక్షలు తెలిపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు.



అనతరం కొత్త లింగాల అంగన్ వాడి కేంద్రంలో దాతలు డా.జానకిరామయ్య సరోజిని మనమడు అభి ఏర్పాటు చేసిన పవర్ ఇన్వెటర్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రారంభించారు. భవిత కేంద్రను కలెక్టర్ పరిశీలించారు.

జిల్లా వ్యాప్తంగా నేడు నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా కల్లూరులోని చంద్రుపట్ల, మండలపాడు, తల్లాడ, కామేపల్లి మండలం గుంప్రేల గూడెం, కొత్త లింగాల, ఏన్కూరు, ఖమ్మం రూరల్ మండలంలో బారుగూడెం, కొణిజెర్ల, గాంధీ నగర్ కాలనీ, కొత్తూరు, కామమార్బన్ మండలం ఇండస్ట్రియల్ ఏరియా, చిమ్మపూడి, మధిర మండలంలో దెందుకూరు, మోటమర్రి, కేజీ సిరిపురం, మామునూరు, సత్తుపల్లి మండలం జవహర్ నగర్, లింగాపాలెం-1, తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెం జిల్లాచెరువు సింగారెడ్డిపాలెం-2 గ్రామాల్లో జన్మించిన ఆడపిల్లల తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి జిల్లా అధికారులు స్వీట్ బాక్స్, సర్టిఫికేట్ అందించి శాలువాతో సత్కరించారు.

జిల్లా వ్యాప్తంగా నేడు నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో జిల్లా అధికారులు మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ పి. సునీత, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి డా. బి. పురంధర్, మత్స్యశాఖ సహాయ సంచాలకులు జి. శివప్రసాద్, ఈడి ఎస్సీ కార్పొరేషన్ కే. నవీన్ బాబు, ఉద్యానవన శాఖ జిల్లా అధికారి ఎంవి. మధుసూదన రావు, భూగర్భ, గనుల సహాయ సంచాలకులు ఆర్. సాయినాథ్, బీసీ అభివృద్ధి అధికారి జి. జ్యోతి, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎన్.విజయలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి కే.రాం గోపాల్ రెడ్డి, జిల్లా ఉపాధి అధికారి యన్.మాధవి, సిపిఓ ఏ శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి బి.కళావతి, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అబ్దుల్ అలీమ్, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి టి.సునీల్ రెడ్డి, ఐసిడిఎస్ ఏసిడిపిఓ ఉషారాణి, మెప్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.మహేందర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కె. రవిబాబు, సీడీపీఓలు, ఏసీడీపిఓలు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల అదుపులో విద్యార్థి నాయకులుసెక్రటేరియట్ వద్ద ఉద్రిక్తత

- ప్రజా పాలనలో విద్యార్థులపై లాఠీచార్జి సిగ్గుచేటు
- హెచ్‌సీయూ భూమిపై ప్రభుత్వం వెనక్కి తగ్గకుంటే పోరాటం ముదురుతుందని హెచ్చరిక
- ప్రజా భూమి కాపాడే వరకు పోరాటం ఆగదంటూ
- ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ స్పష్టం.





**సి కే న్యూస్ షాద్ నగర్:ఏప్రిల్ 3:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) పరిధిలోని 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వేలం వేయకూడదని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు నిర్వహించిన "చలో సెక్రటేరియట్" కార్యక్రమంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. వేలం ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని కోరుతూ విద్యార్థులు పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించగా, పోలీసులతో ఘర్షణ చోటుచేసుకుంది.విద్యార్థులు ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ నినాదాలు చేస్తూ, భూమిని యూనివర్సిటీకి రిజిస్టర్ చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు ఆందోళనను అణచివేయడానికి ప్రయత్నించగా, విద్యార్థి సంఘాల నాయకులు వారిని తీవ్రంగా ప్రశ్నించారు. ఈ క్రమంలో ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి రాథోడ్ ఆకాష్ నాయక్ సహా పలువురు విద్యార్థులను పోలీసులు అరెస్టు చేసి, బేగం బజార్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

ఈ ఘటనపై విద్యార్థి సంఘాల నాయకులు తీవ్రంగా స్పందించారు. ప్రభుత్వ తీరును ఖండిస్తూ, ప్రజల ఆస్తిని వేలం వేయడం అన్యాయమని ఆరోపించారు.ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే 400 ఎకరాల భూమిని హెచ్‌సీయూకు రిజిస్టర్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, ఉస్మానియా యూనివర్సిటీ విడుదల చేసిన అప్రజాస్వామిక సర్క్యులర్‌ను వెనక్కి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.లేని యెడల ప్రభుత్వానికి గుణపాఠం నేర్పుతాం అని హెచ్చరించారు.పోలీసుల లాఠీచార్జిపై విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. "మహిళలను కూడా చూడకుండా లాఠీచార్జి చేయడం సిగ్గుచేటు," అని వ్యాఖ్యానించారు. ఈ ఘటనలో కొంతమంది విద్యార్థులు స్పృహ తప్పి పడిపోయారని సమాచారం.ప్రజాస్వామ్యంలో విద్యార్థులపై దౌర్జన్యం జరగడం గర్హనీయమని వారు అన్నారు.

ఈ ఆందోళనలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గ్యార క్రాంతి కుమార్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వంశి వర్ధన్ రెడ్డి, జిల్లా గర్ల్స్ కన్వీనర్ శ్రావణి, ఉపాధ్యక్షులు అరుణ్ కుమార్ గౌడ్, చింత వెంకటేష్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు చైతన్య, నల్గొండ జిల్లా కార్యదర్శి మురళి తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి.

# గుర్తుకొస్తున్నాయ్..!






- ఆకట్టుకుంటోన్న అడవి బిడ్డల ఆచారాలు.
- అపురూపం జీవన విధానం.
- సజీవ సంస్కృతి, ట్రైబల్ మ్యూజియం.
- భావితరాలకు విలువైన సమాచార వేదిక
- ఐటీడీఏ పీవో రాహుల్ దూరదృష్టి.
- అన్నీ హంగులతో ట్రైబల్ మ్యూజియం.
- త్వరలో ప్రారంభానికి సిద్ధం.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 03,**

భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ ఐఏఎస్ ఆలోచన ప్రతి విషయంలో డిఫరెంట్ గా ఉంటుంది. ప్రతి పనిలో నూతన తరహా కోరుకుంటారు. ఏదైనా చక్కని ఆలోచన వచ్చిందంటే దాన్ని అమలు చేసే వరకు నిద్రపోరు. ఐటీడీఏ పరిధిలోని వివిధ డిపార్ట్మెంట్లో ఇప్పటికే నూతన సంస్కరణలు తీసుకొచ్చి సఫలీకృతులైన ఐఏఎస్ రాహుల్ మరో నూతన వరవడికి శ్రీకారం చుట్టారు. అదే భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలో ట్రైబల్ మ్యూజియం.

గతంలో కొన్ని కొన్ని సౌకర్యాలతో పరిమితమైన ఈ మ్యూజియం ప్రస్తుతం అన్ని హంగులతో సిద్ధమైంది. చూపర్లను ఆకట్టుకునే విధంగా మారింది. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచారాలు, జీవన విధానం కళ్ళకు కట్టినట్లు ఉట్టిపడేలా ఈ ట్రైబల్ మ్యూజియం కేరాఫ్ గా మారింది

**సజీవ సంస్కృతి కేరాఫ్ ట్రైబల్ మ్యూజియం :**

భద్రాచలం ఐటిడిఏ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ట్రైబల్ మ్యూజియం సజీవ సంస్కృతికి నిలయంగా మారింది. గిరిజనుల ఆనాటి ఆచార సాంప్రదాయాలు, జీవన విధానం, పండుగలు, ఉపయోగించిన పనిముట్లు అన్ని సేకరించి ట్రైబల్ మ్యూజియంలో భద్రపరిచారు. తరతరాలుగా వస్తున్న సంస్కృతి సంప్రదాయాలను కళ్ళకు కట్టినట్లు ఈ మ్యూజియంలో ఉన్న వస్తువులు చూపిస్తున్నాయి. ఇవి చూపర్లను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. గిరిజనుల ఇల్లు, వాకిళ్లు, ఎడ్లబండ్లు, వేటకు ఉపయోగించిన వస్తువులు... ఇలా రకరకాలు ఆనాడు గిరిజనులు ఉపయోగించిన వస్తుశాలను ప్రదర్శనగా ఉంచటంతో ఇవి వీక్షకులను ఆలోచింప చేస్తున్నవి. గిరిజనుల వేషధారణ, అలవాట్లు, కట్టుబాట్లు తరతరాల చిత్రకళ కూడా శోభయామానంగా ఉన్నాయి.

ఈ ట్రైబల్ మ్యూజియమును ఐటిడిఏ పిఓ రాహుల్ ఆధునికరించి ప్రస్తుతం అన్ని హంగులతో తీర్చిదిద్దారు. లైఫ్ స్టైల్ రూమ్, ఆర్నమెంట్ రూమ్, ఫెస్టివల్ రూమ్, హంటింగ్ రూమ్, ఇలా ప్రత్యేక రూముల్లో గిరిజనులు వాడిన పరికరాలను ఏర్పాటు చేశారు. ట్రైబల్ మ్యూజియం కు వచ్చే యాత్రికుల కోసం మరిన్ని అద్భుతమైన ఏర్పాట్లు చేశారు. గిరిజనులు ఉపయోగిస్తున్నటువంటి మట్టి ఇల్లు, ట్రెడిషనల్ హౌస్ లు ఏర్పాటు చేసి వాటిని అందంగా తీర్చిదిద్దారు. చిన్నపిల్లల కోసం ప్రత్యేకమైన బోటింగు ఏర్పాటు చేశారు. బీచ్ వాలీబాల్, బాక్స్ క్రికెట్, బ్యాడ్మింటన్, ఆచరి ఇలా రకరకాల ఆటలు ఆడుకునేందుకు మైదానాన్ని ఏర్పాటు చేశారు. గిరిజనుల రుచికరమైన, బలవర్ధకమైన ఆహారాన్ని ఈ ట్రైబల్ మ్యూజియంలో సిద్ధంగా యాత్రికుల కోసం ఉంచుతున్నారు. ఈ తరహా ఫాస్ట్ ఫుడ్ యాత్రకులకు ఎంతగానో సౌకర్యంగా ఉండనుంది. ప్రత్యేక విదలంకరణతో, అడుగడుగు ఆచార వ్యవహారాలు ఉట్టిపడేలా గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను కొనసాగిస్తూ ఆధునిక హంగులతో ట్రైబల్ మ్యూజియాన్ని సిద్ధపరిచారు. భద్రాచలం ప్రాంతానికి వచ్చే యాత్రికులతో పాటు, భక్తులు కూడా ఈ ట్రైబల్ మ్యూజియాన్ని సందర్శించేలా ఏర్పాటు చేశారు. శ్రీరామనవమి రోజున ఈ ట్రైబల్ మ్యూజియం ప్రారంభించనున్నారు.



# నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు....

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**రోడ్డు నిర్మాణ పనులను వర్షాకాలంలోపు పూర్తి చేయాలి**

**ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి విద్యుత్ సబ్ స్టేషన్, రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్ -03 :**నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.

గురువారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించారు.

మద్దులపల్లిలో మద్దులపల్లి నుండి తల్లంపాడు - తెల్దారుపల్లి జెడ్పీ రోడ్డు వరకు సి.ఆర్.ఆర్. నిధులు ఒక కోటి 80 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, వరంగల్ క్రాస్ రోడ్డులో తరుణి హాట్ నందు 2 కోట్లతో ఏర్పాటు చేయనున్న 33/11 కెవి విద్యుత్ ఉప కేంద్రం పనులకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు.



ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ నిరంతర విద్యుత్ సరఫరా అన్ని రంగాలకు అందించేందుకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అవసరమైన ప్రాంతాలలో సబ్ స్టేషన్ లను అభివృద్ధి చేస్తుందని, ఇందులో భాగంగా ఖమ్మం రూరల్ ప్రాంతంలో పవర్ ఇబ్బందులు తొలగించేందుకు సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టామని అన్నారు. పేదల అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వం నిబద్దతతో పని చేస్తుందని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేక పోయినా ఎక్కడా వెనకడుగు వేయకుండా చిత్తశుద్ధితో పని చేస్తున్నామని అన్నారు. గడిచిన 15 నెలలో అన్ని శాఖలలో ప్రక్షాళన చేసి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమాంతరంగా అందిస్తున్నామని అన్నారు. చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను వర్షాకాలంలోగా పూర్తి చేయాలని అన్నారు.

అనంతరం ఖమ్మం రూరల్ మండలం గూడూరుపాడు గ్రామంలో గూడూరు పాడు నుండి గోళ్లపాడు - ఊటవాగు తండ రోడ్డు వరకు 2 కోట్ల 97 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీర్ రాజు చౌహాన్, ఆపరేషన్ సర్కిల్ ఎస్.ఈ.- ఈ. శ్రీనివాస చారి, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బి.హరినాథ్ బాబు, ఆర్డీఓ నరసింహా రావు, తహసీల్దార్ రామ్ ప్రసాద్, డి.ఈ. సి.హెచ్. నాగేశ్వర్ రావు, డి.ఈ. హీరాలాల్, మండల వ్యవసాయ అధికారి, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా ఉపాధి హామీ పనులు.

- తనిఖీ చేసిన పంచాయతీ కార్యదర్శి వెంకటేష్.




**సి కే న్యూస్ షాద్ నగర్:ఏప్రిల్ 3:**గ్రామాల్లో ఉపాధి హామీ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.కేశంపేట మండల పరిధిలోని దత్తాయి పల్లి గ్రామాల్లో జరుగుతున్న వందరోజుల ఉపాధి పనులను గ్రామ పంచాయతి కార్యదర్శి వెంకటేష్ పరిశీలించారు.పంచాయతీ కార్యదర్శి వెంట ఫీల్డ్ అసిస్టెంట్ రాములు,కానుగుల రవి,కుమార్,పెంటయ్య తదితరులు పాల్గొన్నారు..

# జీవితంపై విరేక్తి చెంది యువకుడు, ఆత్మహత్య

**ఏప్రిల్ 04 (సి కె న్యూస్)**



**చేగుంట** :చేగుంట మండలం చిన్నశివనూర్ గ్రామానికి చెందిన, మెదక్ సంతోష్ గౌడ్, వయస్సు, 32 సంవత్సరాలు, తండ్రి రమేష్ గౌడ్, కుటుంబం వృత్తి వ్యవసాయము, రమేష్ గౌడ్ కుమారుడైన, సంతోష్ గౌడ్ కు, పెళ్లి సంబంధాలు, చూస్తున్నారు, తనకు ఎన్ని సంబంధాలు చూసిన పెండ్లి సంబంధం సెట్ కావడం లేదని తరచూ బాధపడుతూ ఉండేవాడు, మనస్థాపానికి గురైన సంతోష్ గౌడ్, బుధవారం నాడు రాత్రి ఏడున్నర గంటల సమయంలో ఇంట్లో ఎవరూ అని గమనించి, దిగులు, చెంది ఇంట్లో ఎవరు లేరు అని గమనించి హాలులో చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు, చేగుంట ఎస్సై,జి చైతన్యకుమార్ రెడ్డి, మేరకు జి చైతన్య కుమార్ రెడ్డిసబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చేగుంట పిఎస్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు,


# ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేయండి.

**మున్సిపల్ కమిషనరును ఆదేశించిన ఎమ్మెల్యే కూనంనేని.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 03,** కొత్తగూడెం మున్సిపాలిటీ, పాల్వంచ మున్సిపాలిటీల పరిధిలోని ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రయాణికులు, పాదచారుల దాహార్తిని తీర్చాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కమిషనరును ఆదేశించారు. కొత్తగూడెం మున్సిపాలిటీ ఇంచార్జి కమిషనర్, పాల్వంచ కమిషనరైన సుజాతకు మంగళవారం ఫోన్ చేసి పలు సూచనలు చేశారు. శ్రీరామ నవమి సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాతోపాటు ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి కొత్తగూడెం, పాల్వంచ మీదుగా వేలాది మంది భక్తులు భద్రాచలం సీతారాముల కల్యాణ మహోత్సవానికి వచ్చి పోతుంటారని, వీరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పరిసర గ్రామాల నుంచి వివిధ పనులపై కొత్తగూడెం జిల్లా కేంద్రానికి, పాల్వంచ పట్టణానికి వచ్చే ప్రజలు తాగునీరు కోసం ఇబ్బందిపడకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. స్వచ్ఛంద సంస్థలు, సంఘాలు చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చాలని సూచించారు.

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి రోటరీ క్లబ్ భద్రాచలం చేయూత.



**సీ కే న్యూస్ ఎటపాక ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 03,**గత నెల హోలీ పండుగ రోజున మార్చి 14వ తారీకు ఎటపాక మండలం సీతాపురం గ్రామంలో ఎస్సీ కాలనీలో రోజు వారి కూలి పని చేసుకొనే కాటూరి నరసమ్మ అనే అభాగ్యురాలి యొక్క తాటాకు ఇల్లు షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా అగ్నికి ఆహుతి అయింది . ఈ విషయాన్ని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు రోటరీ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ షేక్ అజీమ్ కి తెలియజేయగా రోటరీ క్లబ్ భద్రాచలం వారు బాధిత కుటుంబానికి 10000 /- రూపాయల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు ధారా బాలాజీ వైస్ ప్రెసిడెంట్ షేక్ అజీమ్ సెక్రెటరీ నూకల విద్యాసాగర్ ట్రెజరర్ వందవాసు శీను మరియు తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వల్లభనేని చందు గ్రామ కమిటీ అధ్యక్షుడు దుద్దుకురి సతీష్ కొట్టే బాబు కుచ్చెలపాటి కొండయ్య దారా సంతోష్ ముక్తేష్ తదితరులు పాల్గొన్నారు

# లాభదాయక మామిడి పంటను రైతులు సాగు చేయాలి...

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామంలో మామిడి తోటలో పంటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్ -03:** పండ్లలలో లాభదాయక మామిడి పంటను అధికంగా రైతులు సాగు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

గురువారం జిల్లా కలెక్టర్, కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామంలో బానోత్ లక్ష్మణ్ పండిస్తున్న కార్బోరైహిత మామిడి పంటలను పరిశీలించారు.

మామిడితోటలో లక్ష్మణ్, రైతులతో కలిసి కలెక్టర్ ముచ్చటించారు. గతంలో ఏ పంటలు సాగు చేశారు, ఎంత విస్తీర్ణంలో పంట వేశారు, అంతర్ పంటల సాగు ఎమైనా ఉందా, మామిడి పంట సంవత్సరానికి ఎంత దిగుబడి వస్తుంది, నీటి వనరులు ఎలా ఉన్నాయి వంటి వివిధ అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మామిడి సాగు విధానం పంట అధిక దిగుబడి కి తీసుకుంటున్న చర్యలు మార్కెటింగ్ విధానాన్ని రైతును అడిగి తెలుసుకున్నారు .మామిడి సాగుకు రైతులు ఆసక్తి చూపిందుకు చేపట్టాల్సిన చర్యలు వారికి ప్రభుత్వపరంగా అందించాల్సిన తోడ్పాటు వివరాలు అధికారులతో పాటు రైతును అడిగి తెలుసుకున్నారు. కార్బైడ్ రహిత మామిడి పండ్ల విక్రయం ద్వారా అధిక ఆదాయం పొందుతున్న వివరాలతో పాటు కష్ట నష్టాలను రైతు లక్ష్మణ్ నాయక్ ను అడిగి తెలుసుకున్నారు. లక్ష్మణ్ ని ఆదర్శంగా తీసుకొని నేటి యువ రైతులు లాభదాయక పంటలపై ఆసక్తి చూపాలన్నారు.

గ్రామంలో ఉన్న రెవెన్యూ సమస్యలు వివరాలు తెలుసుకున్న కలెక్టర్ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను రైతులు స్వదినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట డిడబ్ల్యూఓ రాంగోపాల్ రెడ్డి, మండల ప్రత్యేకాధికారి మధుసూదన్, ఏడీఏ వెంకటేశ్వరరావు, తహసీల్దార్ సుధాకర్, ఎంపీడీఓ రవీందర్, ఏఓ తారాదేవి, ఏఈ శ్రీనివాసులు, ఆర్డబ్ల్యూఎస్ జేఈ సతీశ్, ఉద్యాన అధికారి వేణు, శ్రావణి, ఆర్ఎ సక్రు, ఎంపీఓ ప్రభాకర్ రెడ్డి, ఏఈఓ ఉషా, జగదీశ్వర్, సూపర్వైజర్ వెంకటమ్మ, అంగన్వాడీ టీచర్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మా భూములను కాపాడండి సార్..

- మంత్రి పొంగులేటికి వినతి చేసిన జీళ్లచెరువు రైతులు
- 70ఏళ్ళ నుంచి సాగు చేసుకుంటున్న దళితుల భూములను సర్వే చేస్తున్న అధికారులు
- తమ బతుకుదెరువు లాక్కుంటే మరణమే అన్న రైతులు
- రైతుల పక్షాన మంత్రితో మాట్లాడిన పెండ్ర అంజయ్య..
- సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటి..
- రైతులకు అన్యాయం చేయొద్దంటూ ఆర్డీవో , తహసీల్దార్ కు ఆదేశించిన మంత్రి పొంగులేటి



**సికే న్యూస్ ప్రతినిధి కూసుమంచి, ఏప్రిల్ 3 :** గత డెబ్బై సంవత్సరాలుగా తమ తాతల తండ్రుల కాలం నుంచి సాగుచేసుకుని జీవనం వెల్ల దీసుకుంటున్న జీళ్ళచెరువు గ్రామానికి చెందిన నిరుపేద దళిత, బీసీ రైతులు రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి వినతి చేశారు. తమ భూములలో రెవెన్యూ అధికారులు అకస్మాత్తుగా సర్వే చేయడం తట్టుకోలేని రైతులు గురువారం మంత్రి కూసుమంచి మండల పర్యటనలో భాగంగా ధర్మతండాకు రావడంతో వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య ఆధ్వర్యంలో సుమారు 40మంది రైతులు మంత్రిని కలిసి గోడు వెళ్ళబోసుకున్నారు. జీళ్లచెరువులోని సర్వే నంబర్ 430లో సుమారు 40మంది రైతులు భూమి సాగు చేసుకుంటుంటే, గురువారం అకస్మాత్తుగా రెవెన్యూ అధికారులు భూమి సర్వే చేయడంతో ఏంటని వారు మంత్రికి వివరించారు. ఈ భూమిని గడిచిన 70ఏళ్ళ నుంచి సాగు చేసుకుంటున్నామని, దరణి వల్ల కొంతమందికి పాస్ పుస్తకాలు వచ్చాయి, కొంతమందికి రాలేదని మంత్రికి వివరించారు. మహిళా రైతులు మంత్రి ఎదుట కన్నీరు మున్నీరైయ్యారు. దీంతో స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వారి సమస్య పట్ల సానుకూలంగా స్పందించారు. తక్షణమే ఆర్డీవో నర్సింహారావు, తహసీల్దార్ కరుణశ్రీ ని పిలిచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కూసుమంచి మండలానికి వందపడకల ప్రభుత్వ ఆసుపత్రి మంజూరైందని, దానిని నిర్మించేందుకు ప్రభుత్వ స్థలం అప్పగించాలని సర్వే చేస్తున్నామని వారు చెప్పడంతో రైతులంతా విస్మయానికి గురైయ్యారు. దీంతో పెండ్ర అంజయ్య మాట్లాడుతూ ఈ సర్వే నంబర్లో కుటుంబానికి ఒక ఎకరం, అర్ధ ఎకరం భూమి జీవనాధారంగా మలుచుకుని వారంతా జీవితం ఎల్లదీస్తుంటే ప్రభుత్వ అధికారులు సర్వే చేస్తూ భయాందోళనకు గురి చేస్తున్నారని అన్నారు. ఆ భూముల విషయంలో సర్వే ఆపకపోతే ఆత్మహత్యే చరణ్యమని రైతులు మంత్రికి వివరించారు. ఇదే గనుక జరిగితే మరణమే శరణ్యమని మంత్రి పొంగులేటికి సమస్య విన్నవించారు. వినతి పరిశీలించిన మంత్రి వెంటనే ఆర్డీవో, తహసీల్దార్ కరుణ శ్రీని సమస్య పరిష్కారం అయ్యే విధంగా చూసి రైతులకు అన్యాయం జరగవద్దని సూచించారు. రైతులంతా దళితులని వారికి గతంలో ప్రభుత్వాలు అందజేసిన భూమి ఇప్పుడు తీసుకుంటే ఎలా అని మంత్రి అధికారులను హెచ్చరించారు సమస్య లేకుండా పరిష్కరించాలని, అవసరం అయితే వేరే అవకాశం ఉంటే చూడాలని వారిని ఆదేశించారు. వినతిపత్రం అందజేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య, కొండా శ్రీనివాస్ రావు, కాసాని వెంకన్న, బాలబోయిన శ్రీను, రైతులు మడిపల్లి ప్రసాద్, చింతలపాటి రామకృష్ణ, గోపి హరినాథ్, గోపి మల్లేష్, బాలబోయిన , గుమ్మడెల్లి వెంకన్న, నాగలక్ష్మి, దళిత రైతులు సుమారు 50మంది పాల్గొన్నారు.

# ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ ప్రజా సంక్షేమానికి కృషి....

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- రేషన్ కార్డు లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ
- యాసంగి సీజన్ లో కూడా రైతులకు బోనస్ చెల్లిస్తాం
- కస్నా తండా గ్రామంలో 8 కోట్ల 30 లక్షల రూపాయల అభివృద్ధి పనులు మంజూరు
- ఖమ్మం రూరల్ మండలం కస్నాతండాలో పర్యటించి బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్ -03 :** ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

గురువారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి ఖమ్మం రూరల్ మండలం కస్నాతండ గ్రామంలో కస్నాతండ - తోడేళ్ళ గూడెం రోడ్డు వయా మద్రికుంట వరకు 3 కోట్ల 3 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజా దీవెనలతో ఏర్పడిన ప్రభుత్వంలో మంత్రిగా ఉండటంలో పాలేరు ప్రజల ఆశీర్వాదం ఉందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. 25 లక్షల 65 వేల 631 మంది రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ పూర్తి చేసామని అన్నారు.

ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన 8 వేల 670 కోట్ల రూపాయలు రైతు బంధు నిధులను చెల్లించామని అన్నారు. వానాకాలం పంటలో సన్న రకం పండించిన ధాన్యానికి బోనస్ అందించామని అన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన పెట్టుబడి కంటే అధికంగా ఎకరానికి 12 వేల రూపాయలు రైతు భరోసా నిధులు అందిస్తున్నామని అన్నారు. యాసంగి లో కూడా రైతుల పండించిన ధాన్యానికి బోనస్ చెల్లిస్తామని మంత్రి తెలిపారు.

ఉగాది పర్వదినం నుంచి రేషన్ కార్డు ద్వారా పేదలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. రాబోయే కొద్ది రోజులలో అర్హులైన వారికి నూతన రేషన్ కార్డుల జారీ చేస్తామని అన్నారు. పేదలకు దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామని, శ్రీరామ నవమి తర్వాత కస్నా తండా లో ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు.

కస్నాతండ - తోడేళ్ళ గూడెం రోడ్ వరకు 3 కోట్ల 3 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని, కస్నా తండా నుంచి ములకలపల్లికు 3 కోట్ల 74 లక్షల మంజూరయ్యాయని రాబోయే వారం రోజులలో ఈ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. కస్నాతండా గ్రామంలో 8 కోట్ల 30 లక్షల విలువ గల పనులు మంజూరు చేసుకున్నామని, వీటిని క్రమపద్ధతిలో పూర్తి చేసుకుందామని అన్నారు. కమ్యూనిటీ హాల్, పల్లె దవాఖానా ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, నేడు అనేక కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారని, విద్య , వైద్యం, వ్యవసాయ రంగాలలో ప్రజల సంక్షేమం కోసం దృష్టి సారించారని అన్నారు. వరదల సమయంలో 3 రోజుల వ్యవధిలో పది వేల రూపాయల పరిహారం అందించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఆర్డీఓ నరసింహా రావు, తహసీల్దార్ రామ్ ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి బుధవారం గ్రీవెన్స్ డే. ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు.



**సికె న్యూస్ ప్రతినిధి** గత వైసిపి ప్రభుత్వ వైఫల్యాలతో నేడు ప్రజాసమస్యల వెల్లువ - ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు

చోడవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో "ప్రజా గ్రీవెన్స్ డే" నిర్వహించిన చోడవరం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు

అవినీతి, కక్ష పూరిత రాజకీయాలతో గత వైసిపి ప్రభుత్వము, స్థానిక వైసిపి ప్రజాప్రతినిధులు కాలం గడిపేసారని ఫలితంగా నేడు ప్రజల నుండి సమస్యలు వెల్లువెత్తుతున్నాయని చోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు చోడవరం నియోజకవర్గ చోడవరం మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు గురువారం నాడు ప్రజా గ్రీవెన్స్ డే నిర్వహించారు. ఈ గ్రీవెన్స్ కు ప్రజలు మరియు తెలుగుదేశం పార్టీ నేతలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు మాట్లాడుతూ ...

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అభివృద్ధి మరియు సంక్షేమాన్ని అందించాలన్న లక్ష్యంతో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.

ప్రజలకు ప్రభుత్వాన్ని మరియు సేవలను మరింత చేరువ చేయటానికి ఇప్పటికే వాట్సాప్ గవర్నెన్స్ పేరుతో అనేక సేవలను అందిస్తుంది.

ఈ రోజు మరో ముందడుగు వేసి ప్రతి బుధవారం గ్రీవెన్స్ డే నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ ఆదేశించటాన్ని నేను స్వాగతిస్తున్నాను.

ఇప్పటికే "మీతోనే నేను - మీ వెంటనే నేను" కార్యక్రమం పేరుతో క్షేత్ర స్థాయిలో పర్యటించటంతో పాటు, ప్రతి రోజు పార్టీ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటున్నాను.

గ్రీవెన్స్ డే నిర్వహించిన ప్రతి రోజు కూడా అనేక సమస్యలతో వస్తున్నారు.

ప్రధానంగా మండలంలో కనీస మౌలిక సదుపాయాలు అయిన డ్రైన్లు, రోడ్లు మరియు మంచినీటి సమస్యలు తీర్చమని కోరుతున్నారు.

గడిచిన 5ఏళ్ల కాలంలో వైసిపి నేతలు ఎక్కడ కూడా ప్రజలకు అందుబాటులో లేకుండా, అవినీతిలో మునిగి తేలి ప్రజల్ని, ప్రజా సమస్యల్ని గాలికి వదిలి వేశారని, స్థానిక వైసిపి నేతలు కాంట్రాక్టర్ల దగ్గర కమిషన్లు తిని, బిల్లులు కూడా చెల్లించకుండా వేధించారని, కాంట్రాక్టర్లు పనులు చేయాలంటే వెనకడుగు వేసేలా చేసి, నియోజకవర్గ అభివృద్ధి కుంటు పడేలాగా చేసారు.

ఏదయినా ప్రజా సమస్యల మీద ప్రశ్నిస్తే కేసుల పెట్టేవారని, నేడు ప్రజా ప్రభుత్వంలో ప్రజలు స్వేచ్ఛావాయువులు పీల్చుతూ, అనేక సమస్యలను మా దృష్టికి తీసుకొని వస్తున్నారు.

వీటన్నిటినీ నిశితంగా పరిశీలించి, సాధ్యమైనంత వరకు ఇక్కడికి ఇక్కడే పరిష్కరించి, మిగిలినవి అధికారులకు ప్రజల అర్జీలను పంపిణీ, నిర్ణీత సమయంలోగా పూర్తి చేసేలాగా ఆదేశిస్తున్నాము.

దీనిని వలన ప్రతి ఒక్కరూ ఇది మంచి ప్రభుత్వం అంటూ కితాబు ఇస్తున్నారని, దీనికి అనుగుణంగానే తమ పాలన ఉంటుందని ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామ ప్రజలు ,మండల పార్టీ అధ్యక్షులు గంగాధర్ ఎంపీపీ గాడి కాసులమ్మ వైస్ ఎంపీపీ శరగడం లక్ష్మి, నగేష్ మాజీ ఎంపీపీ గూనూరు పెదబాబు ఎంపీడీవో ఆంజనేయులు,సర్పంచులు, ఎంపీటీసీలు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు కూటమి నాయకులు కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు

# మోడల్ గ్రామాలలో ప్రతి ఇంటికి సోలారు యూనిట్లు ఏర్పాటుచేయాలి

- జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్



**సికె న్యూస్ ప్రతినిధి** జిల్లాలో పి.ఎం. సూర్యఘర్ పథకంక్రింద మోడల్ గ్రామాలుగా ఎంపికచేసిన అయిదు గ్రామాలలో ప్రతి ఇంటికి సోలారు యూనిట్ ఏర్పాటుచేయాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. గురువారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో మోడల్ గ్రామాలుగా గుర్తించిన మండలాల అభివృద్ధి అధికారులు, గ్రామ సర్పంచ్ లు,సచివాలయాల సిబ్బంది మరియు విద్యుత్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు.

సమావేశంలో మోడల్ గ్రామాలుగా గుర్తించిన కశింకోట మండలం బయ్యవరం, సబ్బవరం మండలం గుల్లేపల్లి, మునగపాక మండలం తోటాడ, ఎస్.రాయవరం మండలం గుడివాడ, గొలుగొండ మండలం గొలుగొండ గ్రామాలలో పి.ఎం. సూర్యఘర్ పథకం అమలు పురోగతిని సమీక్షించారు. గ్రామవారీగా వచ్చిన ధరఖాస్తులు, వాటిపై తీసుకున్నచర్యలు, లబ్దిదారులకు బ్యాంకురుణం మంజూరు వివరాలు తెలుసుకున్నారు.

కార్యక్రమంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ సోలారు యూనిట్ ఏర్పాటుకు ఉచిత ధరఖాస్తుతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సబ్సిడీ మరియు బ్యాంకు రుణం మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు అవగాహన కల్పించి, ప్రతి ఇంటికి 1 కె.వి. సోలారు యూనిట్ ఏర్పాటుచేసుకొనేలా చర్యలుతీసుకోవాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాలలో సభ్యత్వం గల మహిళలకు బ్యాంకు లింకేజీ అందించాలని తెలిపారు. ఈ పథకం అమలులో విద్యుత్ శాఖ అధికారులు చొరవ చూపాలని, ఇతర సిబ్బంది సహకారంతో లక్ష్యం పూర్తిచేయాలని తెలిపారు. ఒక వారం రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ప్రతి ఒక్కరి నుండి ధరఖాస్తులు తీసుకొని, చర్యలుతీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం ఉచిత విద్యుత్ సౌకర్యం పొందుతున్న ఎస్.సి., ఎస్.టి. కుటుంబాల వారికి మాత్రమే విద్యుత్ శాఖ ద్వారా యూనిట్లు ఏర్పాటుచేయడం జరుగుతుందని, మిగిలిన అందరూ ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను, బ్యాంకు రుణాలను పొందడం ద్వారా ఈ పథకాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టరు తెలిపారు. సచివాలయ సిబ్బంది వారి పరిధిలో గల ఇండ్లయజమానులందరూ ధరఖాస్తులు చేసుకొనేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ సి.ఇ.ఒ. పి.నారాయణమూర్తి, ఎపిఇపిడిసిఎల్ ఎస్.ఇ. జి.ప్రసాద్, జిల్లా పంచాయితీ అధికారి పి. శిరీషారాణి, లీడ్ బ్యాంకు మేనేజరు కె.సత్యనారాయణ, డిఆర్డిఎ పి.డి. కె.శచీదేవి, మండల అభివృద్ధి అధికారులు, మోడల్ గ్రామాల సర్పంచ్ లు, సచివాలయ సిబ్బంది హాజరయ్యారు.